# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# వార్త
ఆదివారం 02, జూన్ 2024 | 16 పేజీలు




## రాష్ట్ర అవతరణ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్న కలెక్టర్


16 లో..





# ఉద్యమాల గుమ్మం ఖమ్మం

## ఖమ్మంలో రగిలి ఒక్కసారిగా ఎగిసి తెలంగాణ సాధించుకున్నాం




2వ పేజీలో...

**ఖమ్మం బ్యూరో, జూన్ 1, ప్రభాతవార్త:** లాఠీలకు ఎదురొడ్డి.... తూటాలకు ఎదురునిల్చి... జైళ్లను ఉద్యమకారులతో నింపినప్పటికి మా తెలంగాణ మాకు కావాలనే చైతన్యవంతమైన ఉద్యమాన్ని అందించిన ఉద్యమాల గుమ్మం ఖమ్మం...పాలకులేవరైనా మా పాలనే ఉండాలి అంటూ తెలంగాణ ఉద్యమ చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది ఖమ్మం. 1969 తొలిదశ ఉద్యమంలో ఆంద్ర వలస వాదులు గో బ్యాక్ అంటూ నినదించి మలిదశ ఉద్యమానికి ఊపిరినిచ్చింది ఖమ్మం జిల్లానే... తొలిదశ ఉద్యమంలో పాల్వంచలోని థర్మల్ విద్యుత్ కేంద్రం (కెటిపిఎస్) తెలంగాణ ప్రజా పోరాటానికి అంకురార్పణ జరిగింది.ఇల్లందుకు చెందిన కొలిశెట్టి రామదాసు సింగరేణి, కెటిపిఎస్ కేంద్రాల్లో జరిగిన అన్యాయాలపై మొదటి వెలుగులోకి తెచ్చి 1968లో ఇల్లందులో తన అనుచరులతో కలిసి నిరాహారదీక్షకు దిగారు. ఆ దీక్షలో ఉద్యోగులు, యువకులు, ప్రజానీకం పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మొదటి సారిగా పోలీసులు శాంతియుతంగా నిరాహారదీక్ష చేస్తున్న ఉద్యమకారులపై లాఠీచార్జి ప్రయోగించి కాల్పులు జరిపారు.

### లాఠీలకు ఎదురొడ్డి తూటాలకు ఎదురునిల్చి జైళ్లపై తెలంగాణ జెండా

ఉద్యమకారులు తిరగబడి "చేతన్" అనే సిఐతో పాటు పోలీస్ సిబ్బందిని చితకబాదారు. అటు తర్వాత జనవరి 1969 జనవరి 5న కేటిపిఎస్, సింగరేణిలో ఆంధ్ర ప్రాంత ఉద్యోగులను తొలగించి వారి స్థానంలో స్థానిక ముల్కీలను నియమించాలని కోరుతూ అదే రోజు పాల్వంచలో కార్మిక నాయకుడైన పోటు కృష్ణమూర్తి నిరహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షను భగ్నం చేసేందుకు పోలీసులు లాఠీచార్జ్ ప్రయోగించినప్పటికి 13రోజులపాటు దీక్ష కొనసాగింది. తదనంతరం ఆంధ్రప్రాంత



ఉద్యోగుల ఆస్తులపై దాడులు జరగడంతో పోలీసులు ఆయన్ను ఆరెస్ట్‌చేసి జైలుకు పంపారు. ఇదే సమయంలో కొత్తగూడెంలో శాంతియుతంగా



# పర్ణశాలకు పోటెత్తిన.. హనుమాన్ భక్తులు

**భారీగా హనుమాన్ భక్తులు తరలిరావడంతో కిక్కిరిసిన పర్ణశాల పురవీధులు**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త:** హనుమాన్ జయంతి సందర్భంగా దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పర్ణశాలకు శనివారం భక్తులు పోటెత్తారు. ఉదయం నుంచే వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పర్ణశాల పుణ్యక్షేత్రానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా పర్ణశాల పురవీధులు పరిసర ప్రాంతాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. పర్ణశాలలోని శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో హనుమాన్‌భక్తులు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. దేవాలయం పక్కనే ఉన్న పంచవటి కుటీరం, సీతమ్మవారి నారచీరల ప్రదేశం, ఇసుకేసినా రాలనంత హనుమాన్ భక్తులతో నిండిపోయింది.

8వ పేజీలో...

# అన్నదాత పొలంబాట

- జోరందుకున్న వ్యవసాయ పనులు
- దుక్కులు దున్నడంలో బిజీ బిజీ
- తొలకరికోసం ఎదురుచూపులు
- పత్తి, వరి పంటకు ప్రాధాన్యం



8వ పేజీలో...

## గిరిజనులు తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్**

**భద్రాచలం, ప్రభాతవార్త :** రోజురోజుకు ఎండ తీవ్రత ఎక్కువ అవుతు న్నందున మారుమూల ఆదివాసీ గిరిజన గ్రామాలలో నివసిస్తున్న గిరిజన కుటుంబాలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.



16వ పేజీలో...

# ఉద్యమాల గుమ్మం ఖమ్మం

(మొదటి పేజీ తరువాయి..)

ఖమ్మంలో రగిలి ఒక్కసారిగా ఎగిసి తెలంగాణ సాధించుకున్నాం.

ఉద్యమం కొనసాగిస్తున్న ఉద్యమకారులపై పోలీసులు కాల్పులు జరిపారు.1969 ఆగస్టు 5న కాల్పుల్లో కె.రాంచందర్, ఎండి.దస్తగిరిలు చనిపోగా వందలాది మందికి లాఠీదెబ్బలు, తూటాల గాయాలయ్యాయి. అటు తర్వాత ఖమ్మం ఎస్ఆర్అండ్‌బిజిఎన్ఆర్ ప్రభుత్వ కళాశాల విద్యార్థి నాయకుడు రవీంద్రనాథ్ 1969 జనవరి 8న తెలంగాణ రక్షణ సాధన పేరుతో ఖమ్మంలోని గాంధీచౌక్‌లోని గాంధీ విగ్రహం వద్ద నిరాహారదీక్ష చేశారు. దీంతో తెలంగాణ వ్యాప్తంగా కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో విద్యార్థులు రోడ్లపైకి వచ్చి మా తెలంగాణ మాకు కావాలని ఉవ్వెత్తున ఉద్యమాన్ని కొనసాగించారు. ఇదే సమయంలో ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని విద్యార్థి సంఘాలన్ని కలిసి జనవరి 12న ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి రవీంద్రనాథ్ ఆమరణ దీక్షకు సంఘీభావం ప్రకటించడంతో ఉద్యమం పతాకస్థాయికి చేరుకుంది. తెలంగాణ వ్యాప్తంగా ఉద్యమం రగలడంతో రవీంద్రనాథ్‌ను జనవరి 22వ తేదిన అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా పోలీసులు బాష్పవాయువు ప్రయోగించి లాఠీలు ఝులిపి ఉద్యమకారులను చెదరగొట్టారు. దీంతో తెలంగాణ తొలితరం ఉద్యమంలో ఖమ్మంజిల్లా పాత్ర ఎంతో కీలకంగా సాగింది.

అటు తర్వాత 2001లో ప్రారంభమైన మలిదశ ఉద్యమంలోను ఉమ్మడి జిల్లా పాత్ర ఎంతో కీలకమైంది. ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు, ఉద్యోగులు ఏకమై ఉద్యమాన్ని పతాకస్థాయికి తీసుకెళ్లారు. ఒకవైపున గద్దర్, అరుణోదయ కళాకారులు, ఇతర కళాకారులు జిల్లాలో పర్యటిస్తూ తెలంగాణలో జరిగే అన్యాయంపై కళాప్రదర్శనలిచ్చి ప్రజలను చైతన్యపర్చారు. ఖమ్మం జిల్లాలో తెలంగాణ ఉద్యమ స్వరూపాన్ని గమనించలేకపోయిన పాలకులు తెలంగాణ ఉద్యమకారుడైన కేసీఆర్‌ను 2009 నవంబర్ 29న కరీంనగర్‌లో అరెస్ట్ చేసి ఖమ్మంకు తరలించి ఖమ్మం జైలులో బంధించారు. జైలులో కేసీఆర్ ఆమరణ నిరాహారదీక్షకు దిగడంతో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసీఆర్ ఆరోగ్యం క్షీణించిందనే విషయం బహిర్గతం కావడంతో జిల్లా వ్యాప్తంగా తెలంగాణ ఉద్యమం మరింత ఎగిసిపడింది. ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద సిపిఐఎంఎల్ ప్రజాపంథా పార్టీ నేత పోటు రంగారావు ఆధ్వర్యంలో మిలిటెంట్ పోరాటాన్ని కొనసాగించారు. ఈ సమయంలో పోలీసులు జరిపిన లాఠీచార్జిలో పివోడబ్ల్యూకి చెందిన మహిళా కార్యకర్త గర్భస్రావం కూడా జరిగింది. దీంతో ఒక్కసారిగా ఉద్యమం రాష్ట్ర వ్యాప్తంగా పతాక స్థాయికి చేరింది. ఇదే సమయంలో కేంద్ర హోంమంత్రి తెలంగాణ ఏర్పాటు ప్రక్రియ ప్రారంభమైందని ప్రకటించారు. అటు తర్వాత 2014 జూన్ 2న పార్లమెంట్‌లో తెలంగాణకు ఆమోదముద్ర పడటంతో తెలంగాణ రాష్ట్ర ఆవతరణ జరిగింది.

**- జిల్లాకు అన్యాయం -**

ఒక వైపు తెలంగాణ సాధించుకున్నామనే సంతోషంలో జిల్లా ప్రజలు ఉండగా ఆంధ్రపాలకులు పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పేరుతో ఉమ్మడి జిల్లాలో 46 మండలాలు ఉండగా 6 మండలాలను ఆంధ్రాలో కలిపేశారు. జిల్లాల పునర్విభజన పేరుతో 2016లో చింతూరు, వీఆర్‌పురం, కూనవరం, కుక్కునూరు, వేలేరుపాడు మండలాలను ఆంధ్రాలో కలిపేశారు. అలాగే భద్రాచలం పట్టణం, భద్రాచలం సీతారామ చంద్రస్వామి దేవస్థానాన్ని మాత్రమే తెలంగాణలో ఉంచి 20గ్రామ పంచాయితీలను ఆంధ్రాలో విలీనం చేశారు. అలాగే బూర్గంపాడులోని 8గ్రామ పంచాయితీలను కూడా ఆంధ్రాలో కలిపేశారు. దీంతో గుడి తెలంగాణలో ఉండగా దేవాలయానికి చెందిన భూములు సైతం ఆంధ్రాలో ఉండిపోవడం గమనార్హం. అలాగే సీలేరు విద్యుత్ ప్రాజెక్టు కూడా ఆంధ్రాలో కలపడంతో జిల్లాకు తీరని నష్టం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన పాలకులు జిల్లాకు మొండిచేయి చూపారు. ప్రధానంగా అయోధ్యలోని రామమందిరం తర్వాత దక్షిణాదిలో పేరొందిన దేవాలయం భద్రాద్రి రామాలయం ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ దేవాలయ అభివృద్ధికి 100కోట్లు ఇస్తున్నట్లు ప్రకటించి శూన్యాస్త్రాం చూపారు. ప్రతి ఏటా జరిగే రాములోరి కళ్యాణోత్సవానికి పట్టు వస్త్రాలు ప్రసాదించే ఆచారం ముఖ్యమంత్రి హాజరై చేయాల్సి ఉంది. కనీసం ఆ కార్యక్రమానికి సైతం పదేండ్లలో కేసీఆర్ ఏనాడు హాజరుకాలేదు. అలాగే భద్రాచలం థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణం పూర్తి కాలేదు. దీన్ని పూర్తి చేయాల్సి ఉంది. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం ఎక్కడి వేసిన గొంగలి అక్కడే మాదిరిగానే ఉంది. ఇక్కడ ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం జరిగితే ఉమ్మడి జిల్లాలో నిరుద్యోగ సమస్య తీరనుంది. వారితో పాటు ఆరున్నర లక్షల ఎకరాలకు సాగునీరిందించే సీతారామ ప్రాజెక్టు పనులు నత్తనడకగా సాగుతున్నాయి. ఈ ప్రభుత్వం సరిపడా నిధులను విడుదల చేయాల్సి ఉంది. తెలంగాణలోనే ఆయిల్‌పామ్ తోటల పెంపకం ఉమ్మడి జిల్లాలో అధికంగా ఉంది. ఇక్కడ పండించిన ఆయిల్ పామ్ గెలల నుంచి నూనెను ఉత్పత్తి చేయడానికి ఆయిల్‌పామ్ పరిశ్రమను కొత్తగా ఏర్పాటు చేస్తామని ప్రకటించారే కాని అమలు కాలేదు. నాగార్జున సాగర్ ఎడమకాలువ ద్వారా మూడులక్షల ఎకరాలకు సాగవుతుంది. కాలువలన్ని పూడిపోయి నీటి ప్రవాహానికి అవరోధంగా మారాయి.తక్షణమే మరమ్మత్తులు చేయాల్సిన అవసరం ఉంది. తాలిపేరు, ఎద్ద వాగు, మూకమామిడి, లంకాసాగర్, వైరా రిజర్వాయర్ వంటి మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టులు మరమ్మత్తులకు నోచుకోకపోవడంతో వాటి కింద ఆయకట్టుకు నీరు సక్రమంగా అందడం లేదు. వీటిపై ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ పెట్టి నిధులు విడుదల చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**నడిగూడెం,జూన్01, (ప్రభాతవార్త :**

అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టే పనుల్లో నాణ్యత ప్రమాదాలు పాటించాలని, గడువు లోపు పనులు పూర్తి గావించాలని కోదాడ పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటయ్య కోరారు. శనివారం మండలంలో అమ్మ ఆదర్శ పాఠశాలల్లో కొనసాగుతున్న పనులను పరిశీలించారు. ఎక్‌లాస్కాన్‌పేట, తెల్లబెల్లి, రామాపురం, చాకిరాల, శ్రీరంగాపురం, ప్రాథమిక పాఠశాలల్లో జరుగుతున్న పనులను తనిఖీ చేసి ఆయన మాట్లాడారు. మూత్రశాలలు, మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యం కల్పించే విషయంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అన్నారు. ఇప్పటికే మండలంలో 8 పాఠశాలల్లో విద్యుత్ పనులు పూర్తి అయ్యాయని అన్నారు. రూ.25వేలు చొప్పున నిధులు మంజూరు చేశామని అన్నారు. విద్యార్థులకు త్రాగునీటి సౌకర్యం కల్పించేందుకు ఆధునిక పద్దతిలో నల్లలను ఏర్పాటు చేయాలన్నారు. సాగునీటి ప్లాట్‌ఫామ్స్ వద్ద టైల్స్‌ను వేయాలని అన్నారు. పనులు పూర్తి గావించగానే వెంటనే బిల్లులు చెల్లిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ హర్ష, ఏఈ రంగారావు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా హనుమాన్‌జయంతి వేడుకలు

**నడిగూడెం,జూన్01, (ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన నడిగూడెం, బృందావనపురం గ్రామాల్లో శ్రీకోదండ రామస్వామి, ఆంజనేయస్వామి దేవాలయాల్లో హనుమాన్ జయంతి వేడుకలు శనివారం ఘనంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. స్వామి వారికి అభిషేకాలు, ఆకుపూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఆలయాలకు తరలి వచ్చి అభిషేకాల్లో పాల్గొని భగవంతుడి కృపకు పాత్రులయ్యారు. ఆలయ అర్చకులు వరదాచార్యులు, రాజశేఖరశర్మ, సాయికృష్ణమాచార్యులు ఎంతో నిష్ఠతో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. హనుమాన్ జయంతి ప్రాధాన్యతను తెలియజేశారు. భక్తులు ఉపవాస దీక్షలను ఆచరించారు. హనుమాన్ చాలీసా పారాయణాన్ని పఠించారు. పలు దేవాలయాల్లో మూడు సార్లు మరికొన్ని దేవాలయాల్లో 11 సార్లు, హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. భక్తులు మొక్కులను సమర్పించుకున్నారు. అన్నదాన కార్యక్రమాలను చేపట్టారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిసాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా నిర్వహకులు తగిన ఏర్పాట్లను చేశారు.



## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

**నడిగూడెం,జూన్01, (ప్రభాతవార్త :**



నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని విత్తనాల కృత్రిమ కొరత సృష్టిస్తే కేసులు పెడతామని మండల సీడ్ టాస్క్‌ఫోర్స్ టీం సభ్యుడు, మండల స్పెషల్ ఆఫీసర్ జిల్లా అటవీ శాఖ అధికారి వేమూరి సతీష్‌కుమార్ అన్నారు. శనివారం స్థానికంగా విత్తనాల దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. విత్తనాల నిల్వలను పరిశీలించారు. నాణ్యమైన విత్తనాలను మాత్రమే అమ్మాలని సూచించారు. విత్తనాలను కొనుగోలు చేసుకున్న రైతులు రశీదులు తీసుకోవాలని అన్నారు. రికార్డులను నిర్వహించాలని డీలర్లకు సూచించారు. నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేసుకునే విషయంలో రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హేమమాలిని, మండల వ్యవసాయ శాఖ అధికారి రాజగోపాల్‌రావు, ఎస్సై అజయ్‌కుమార్, డీలర్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యాసంస్థల మూసివేతకు కారణం ప్రభుత్వ వైఫల్యమే

**-ఆర్థిక అసమానతలు పోవాలంటే ప్రభుత్వ బడులు నిలబడాలి**



**కోదాడ ప్రభాతవార్త:** విద్యార్థుల నమోదు లేక మూతపడే స్థితికి వస్తున్న ప్రభుత్వ విద్యా సంస్థలను నిలబెట్టే బాధ్యత ప్రజా ప్రతినిధులదే అని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని పబ్లిక్ క్లబ్ ఆవరణలో తెలంగాణ పౌరస్ స్పందన వేదిక కోదాడ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పది ఏళ్లలో ప్రభుత్వ వైఫల్యంతో ప్రభుత్వ విద్యారంగం సంక్షోభంలోకి నెట్టివేయబడిందని ఆవేదన వ్యక్తం చేశారు. బడిబాటలో అందరూ భాగస్వాములై ప్రభుత్వ బడిని నిలపాలన్నారు. ప్రభుత్వ బడులు నిలబడాలని, చదువుల్లో అంతరాలు పోవాలని, అప్పుడే రాజ్యాంగంలో ఉన్న విధంగా ఆర్థిక అసమానతలు తగ్గుతాయన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలు, పాఠశాలలు, కళాశాలల పరిరక్షణకు విద్యా, వైద్యం ప్రభుత్వ బాధ్యత అనే నినాదంతో తెలంగాణ పౌర స్పందన వేదిక అందరినీ భాగస్వాములు చేసి కృషి చేస్తుందన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ పౌర స్పందన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కేవీ మంగా, జిల్లా అధ్యక్షులు ఆర్.ధనమూర్తి, కోదాడ ప్రాంతీయ అధ్యక్షులు వెంకటరమణ, టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పి.శ్రీనివాస్ రెడ్డి, టీపీఆర్‌పిఎ జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం వెంకటరెడ్డి, యుటిఎఫ్ బాధ్యులు పాల్గొన్నారు.

## శివాలయంలో ప్రత్యేక పూజలు

**నార్కట్‌పల్లి, జూన్ । ప్రభాతవార్త** మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం పుట్టిన రోజు సందర్భంగా వారికి దీర్ఘాయువు, మునుముందు మరిన్ని ఉన్నత పదవులు కలిగి ప్రజలకు మరిన్ని సేవలు చేసే విధంగా వారికి శక్తిని ప్రసాదించాలని కోరుతూ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రసిద్ధ శైవక్షేత్రం పానగల్లు ఛాయా సోమేశ్వరాలయంలో ప్రత్యేక అభిషేక, పూజార్చనలు నిర్వహించారు. కార్యక్రమంలో సౌరవాణి నాయకులు నడిగోటి శేఖర్, ముక్కముల నాగరాజు, ముప్పిడి రవి, ఉద్యమ నాయకులు సింగం నరసింహ యాదవ్, శివరాత్రి మహిపాల్, ముక్కమల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబును కలిసిన రాష్ట్ర ఎస్సీసెల్ ఉపాధ్యక్షులు

**చిలుకూరు, జూన్ 01 (ప్రభాతవార్త :**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు అమరారపు శ్రీమన్నారాయణ హైదరాబాద్‌లోని చంద్రబాబును శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే స్థానిక ఎన్నికల్లో టిడిపి సర్పంచ్, ఎంపిటిసి, జెడ్పిటిసి, అన్ని ఎన్నికల్లో పోటీ చేయ్యాలని, తెలంగాణ రాష్ట్ర నాయకత్వం అనుబంధ సంఘాల నాయకులతో చర్చించినట్లు ఆయన తెలిపారు.

## అంబరాన్నంటిన హనుమాన్ జయంతి వేడుకలు

### భక్తులతో కిటకిటలాడిన హనుమాన్ దేవాలయాలు



**సత్తుపల్లి, జూన్ 01, (ప్రభాతవార్త):**
హనుమాన్ జయంతి వేడుకలు సత్తుపల్లి మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో శనివారం హనుమాన్ జయంతి వేడుకలు అంబరాన్నంటేలా





ఆలయ కమిటీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం నుండి అంజన్నకు అభిషేకాలు, అష్టోత్తరాలు, సింధూర తైలంతో ప్రత్యేక పూజలు, హనుమాన్ చాలీసాలతో, జై శ్రీరామ్, జై జై శ్రీరామ్ అంటూ మారు మ్రోగాయి. సత్తుపల్లి పట్టణంలోని మెట్ట ఆంజనేయస్వామి ఆలయం, రాజీవ్‌నగర్‌లోని అ భయాంజనేయ స్వామి వారి ఆలయం, హనుమాన్ నగర్‌లో ప్రసన్నాంజనేయ స్వామివారి ఆలయం, అయ్యగారి పేట హనుమాన్ ఆలయాలతో పాటు మండల పరిధిలోని కొత్తూరు, సిద్ధారం, గంగారం, కాకర్లపల్లి, తుంబూరు,స దాశివునిపాలెం, కిష్టారం గ్రామాలలో హనుమాన్ జయంతి వేడుకలు ఆలయ కమిటీల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా అంబరాన్నంటేలా నిర్వహించారు. రాజీవ్‌నగర్‌లో చిలుకూరి హరికృష్ణారెడ్డి, దీప్తి దంపతుల నేతృత్వంలో మందపాటి అనీల్ రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. ఆలయ పూజారి, ఆచార్యుల ఆధ్వర్యంలో పుష్పాభిషేకం, అష్టోత్తర నామాలు నిర్వహించారు. నిమ్మగడ్డ రజని, ఆర్. లక్ష్మీ, ప్రభావతి, మందపాటి శారద, యామిని, వెంకట నాగ మహాలక్ష్మీలు హనుమాన్ చాలీసా, శ్రీరామ అష్టోత్తరాన్ని పఠించారు. అనంతరం భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకల్లో రామిశెట్టి కృష్ణ, ఆర్‌విఆఆర్, ఎన్. శ్రీకాంత్, హరి, చ రణ్, వర్మ, హరీశ్, సాయి, ఒబిశెట్టి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

గంగారంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు :
మండల పరిధిలోని గంగారం గ్రామంలో వేంచేసి యున్న శ్రీ ఆంజనేయ స్వామివారి దేవాయలంలో శనివారం హనుమాన్ జయంతి వేడుకల్లో అంబరాన్నంటేలా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంజన్నకు ఉదయం పంచామృతాలు, సింధూరం, తమలపాకులతో అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన మండల పరిషత్ ఉపాధ్యక్షులు దాసరి వెంకట రామిరెడ్డి (చిట్టి నాయన) తనయుడు వ్యాపార వేత్త, మండల కాంగ్రెస్ నాయకుడు, దాసరి మధు మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వారి అనుచరులు పోలగట్ల చెన్నకేశ్వరరావు, కావేటి అప్పారావు, కరాటే రమేష్, జల్లిపల్లి వాసు, కర్నాటి వెంకట్రావు, యామాల ముత్యాలరావు, ఎస్ వెంకటేశ్వరావులు తదితరుల ఆధ్వర్యంలో దాదాపు 2వేల మంది భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. చుట్టు పక్కల గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎం. మోహనావారి, బాలాజీ , కోటమర్తి జవహర్‌లాల్, కోటమర్తి రమేష్, పాకనాటి రాములు, సమయవంతుల బ్రదర్స్, బండారు జగదీష్, మనోజ్, ఊకే ధర్మారావు, షేక్. సుభానీ, బత్తుల కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్ది ఉత్సవాలకు ముస్తాబైన కామేపల్లి

**కామేపల్లి, జూన్ 1 (ప్రభాతవార్త) :**
కామేపల్లిలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు ముస్తాబైయ్యాయి.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్స వాలను పురస్కరించుకుని కన్నుల పండుగగా అంబరాన్నంటే రీతిలో ఉత్స వాలను ఆదివారం నిర్వహించుటకు గాను కార్యాలయాలను ముస్తాబు చేసి విద్యుత్ దీపాలతో ముంచెత్తారు.ఉత్స వాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను అధికారం యం త్రాంగం శనివారమే పూర్తి చేసింది.కామేపల్లి మండల పరిషత్,తాహాశీల్దార్ కార్యాలయం,పిహెచ్‌సి,రైతువేదిక, గ్రంధాల యం సుఅన్నిరంగాల్లో ముస్తాబుచేసి విద్యుత్ దీపాలతో ముంచెత్తారు.

## నేడు తెలంగాణ దశాబ్ది ఉత్సవాలకు ముస్తాబు



**దమ్మపేట రూరల్ ,జూన్ 1 (ప్రభాతవార్త) :**
ఆగష్టు 15 అనగానే స్వాతంత్రదినోత్సం అని క్షణాల్లో ఎలా గుర్తుకు వస్తుందో తెలంగాణ ప్రజలకు " జూన్ 2 " అనగానే తెలంగాణ స్వరాష్ట్ర సాధన దినోత్స వం అని ఎంతటి వారికైనా గుర్తుకు రావాల్సిందే. తెలంగాణ సాధించి నేటికి 10 సంవత్సరాలు కావడంతో "తెలంగాణ దశాబ్ది ఉత్స వాలను " ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించడానికి అన్ని విధాలుగా ముస్తాబులు చేశారు. మండలంలో ఉన్న పోలీస్ స్టేషన్,తహశీల్దార్,యంపిడివో కార్యాలయం, ఐకెపి, వ్యవసాయ , మహిళా సంక్షేమ శాఖ, విద్యుత్, విద్యా, పంచాయితీ కార్యాలయం, వసతి గృహాలు,ఉద్యానవనశాఖ, బ్యాంకులు, మార్కెటింగ్ శాఖ, ఇలా ఒక టేమిటీ అన్నీ ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ కాంతులతో అలంకరించారు. జాతీయ జెండా ఎగురవేసి తెలంగాణ తల్లికి జేజేలు పలకడానికి సిద్ధం అయ్యారు.

## వాసవి దేవాలయంలో హనుమాన్ చాలీసా



**అశ్వారావుపేట రూరల్, జూన్ 1 (ప్రభాతవార్త):**
మండల కేంద్రం అశ్వారావుపేటలో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో హనుమత్ జయంతి వేడుకలను పురస్కరించుకొని శనివారం సాయంత్రం హనుమాన్ చాలీసా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. హనుమత్ జయంతి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిపారు. ఈ నేపధ్యంలో ఇటీవల విడుదల కాబడిన ఇంటర్ తదితర పరీక్షా ఫలితాలలో 90శాతం కంటే ఎక్కువ మార్కులు సాధించిన ఆర్యవైశ్య విద్యార్థులు తోకల లక్ష్మి వైష్ణవి, శీమకుర్తి లిఖిత్ సాయి, జయవరపు లక్ష్మి ప్రియాంక, పెద్దమల్ల గీతశ్రీ మాధురి, కొండా విష్ణుప్రియ, కుంచం మోహిత, సుగ్గల కుష్వాన్త్, పెద్దమళ్ళ షర్మిల సాయి తదితరులను ఆలయ ప్రాంగణంలో చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి పాల్గొనగా చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు సంకా ప్రసాద్, మండల ఆర్యవైశ్య అధ్యక్షుడు శీమకుర్తి శ్రీనివాసరావు, పట్టణ ఆర్యవైశ్య అధ్యక్షుడు జల్లిపల్లి లోక్‌నాథ్ గుప్త, వాసవిక్లబ్ అధ్యక్షుడు జల్లిపల్లి దేవరాజ్, వాసవి అమ్మవారి ఆలయ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మలతో రైతు సంఘ రాష్ట్ర స్థాయి నాయకుల సమావేశం



**దమ్మపేట, జూన్ 1 (ప్రభాతవార్త):**
తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో శనివారం హైదరాబాద్‌లోని సచివాలయంలో రైతు సంఘాల రాష్ట్ర స్థాయి నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఖరీఫ్ సీజన్‌లో రైతు భరోసా అమలు విధానాలపై చర్చ జరిగింది. ఈ సమావేశంలో ప్రణాళిక బోర్డు చైర్మన్ చిన్నారెడ్డి, కిసాన్ కాంగ్రెస్ నాయకులు కోదండ రెడ్డి, అన్వేష్ రెడ్డి, వెంకటేశ్వరరావు, సిపిఐ రైతు సంఘం పశ్య పద్మ, సిపిఎం రైతు సంఘం సాగర్, రైతు స్వరాజ్య వేదిక కన్నెగంటి రవి, విస్సా కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## 30 కేజీల నిషేధిత గంజాయి పట్టివేత

### - ఇద్దరిపై కేసు నమోదు చేసిన పోలీసులు



**పాల్వంచ క్రైం, జూన్ 1 - (ప్రభాతవార్త):**
ఒరిస్సా రాష్ట్రం నుంచి అక్రమంగా తరలిస్తున్న నిషేధిత గంజాయిని పాల్వంచ పట్టణ పోలీసులు శనివారం సాయంత్రం పట్టుకున్నారు. ఒరిస్సా నుంచి విజయవాడకు 30 కేజీల గంజాయిని రెండు బ్యాగుల్లో తరలిస్తున్నారు. వీటి విలువ సుమారు రూ.7.50 లక్షలు ఉంటుంది. పాల్వంచ పట్టణ ఎస్సైలు బాణాల రాము, స్వప్నల ఆధ్వర్యంలో శనివారం పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా కేటీపీఎస్ సీ కాలనీ గేటు వద్ద ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించారు. వెంటనే ఎస్సై వారి వద్దకు వెళ్లి వివరాలు అడుగగా వారు కంగారుపడి తమ వదద ఉన్న బ్యాగులు పట్టుకొని పరిగెత్తారు. అనుమానం వచ్చిన పోలీసులు వారిని వెంబడించి పట్టుకున్నారు. వారిని విచారించగా ఒరిస్సా రాష్ట్రానికి చెందిన వెంకట్రావ్, కార్తీక్ అనే ఇద్దరు రెండు బ్యాగుల్లో 30 కేజీల గంజాయిని విజయవాడకు తరలిస్తున్నట్లు చెప్పారు. పంచుల సమక్షంలో తూకం వేసి స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**తల్లాడ, జూన్ 01, (ప్రభాతవార్త)**
హనుమాన్ జయంతి సందర్భంగా తల్లాడ, మల్లారం, నారాయణపురం గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో అంజనాపురంలోని ఆంజనేయస్వామి ఆలయానికి పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. జయంతిని పురస్కరించుకుని మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరు కావడంతో



అంజనాపురం వద్ద ట్రాఫిక్ స్థంభించింది. ఈ సందర్భంగా భక్తులు పూజా కార్యక్రమాలనంతరం అన్నదానం నిర్వహించారు.




## కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిని కలిసిన పాతమార్కెట్ వర్తకసంఘం

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*







ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ పార్టీ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచిన మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాంనాయక్‌ను పట్టణంలోని పాతమార్కెట్ వర్తకసంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం హనుమాన్‌జయంతి సందర్భంగా వెంకటేశ్వర కాలనీ 4వ లైన్‌లో జరిగిన మహోత్సవాల్లో పాల్గొనేందుకు ముఖ్య అతిధిగా విచ్చేసిన పోరిక బలరాంనాయక్‌ను ఈ సందర్భంగా వర్తకసంఘం సభ్యులు టమాటా మధు, పసుపులేటి రామకృష్ణ, పసుపులేటి పద్మారావు, కలిగినీడి వినోద్‌లు కలిసి శాలువాతో సన్మానించారు.

## ఇరువురి గుర్తు తెలియని వ్యక్తుల మృతదేహాలు లభ్యం

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*



భద్రాచలం పట్టణంలో ఇరువురి మృతదేహాలు వేరు వేరు ప్రదేశాల్లో లభ్యమయ్యాయి. మృతదేహాల వివరాలు సంబంధించిన వివరాలు ఏమీ తెలియకపోవడంతో పట్టణ ఎస్సైలు విజయలక్ష్మి,పీ.వీ.ఎన్.రావులు మృతదేహాలను ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలోని మార్చురీకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ మేరకు ఎస్సైలు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి .. పాతమార్కెట్‌లో ఒక మగవ్యక్తి విగతజీవిగా కనిపించాడని, ఆ వ్యక్తి బ్లాక్ కలర్ ప్యాంటు, బ్లూ అండ్ గ్రీన్ కలర్ షర్ట్ వేసుకుని ఉన్నాడని తెలిపారు. మరో వ్యక్తి ప్రభుత్వ డిగ్రీ కాలేజీ సమీపంలో ఉన్న సాయిబాబా గుడి దగ్గర ఒక గుర్తు మగవ్యక్తి చనిపోయాడని, ఇతని వయస్సు 55 సంవత్సరాల నుంచి 60 సంవత్సరాల లోపు ఉంటుందని, ఛామనచ్ఛాయ శరీర రంగు కలిగి జుట్టు మొత్తం కూడా తెల్లగా ఉండి బ్లూ కలర్ లుంగీ, లైట్ గులాబీ కలర్ చొక్కాను ధరించి ఉన్నాడని, కుడి చేతికి ఆరెంజ్ కలర్ దారం ఉందని, ఈ వ్యక్తి గత 15 సంవత్సరాలుగా సాయిబాబా గుడి వద్ద భిక్షాటన చేస్తూ జీవిస్తున్నాడని తెలిపారు. మృతదేహాల ఆచూకీ తెలిసిన వారు భద్రాచలం పోలీసులను లేదా 8712682160, నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

## సాకేతపురిలో హనుమాన్ జన్మదినోత్సవాలు

*సారపాక, ప్రభాతవార్త :*

బూర్గంపహాడ్ మండలం సారపాకలో శనివారం హనుమాన్ జన్మదినోత్సవం సందర్భంగా సాకేతపురం ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో ఉదయం 4 గంటల నుంచి స్వామి వారికి ప్రత్యేకమైన పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు 41 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం, 11 గంటల నుంచి 12 గంటల వరకు స్వామి వారికి ఆకుపూజ, అనంతరం తీర్థప్రసాద వితరణ, భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నప్రసాద కార్యక్రమాన్ని గ్రామపంచాయతీ ఈవో మహేష్ ప్రారంభించారు. 900 మంది భక్తులకు పైగా అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సాకేతపురం ఆంజనేయస్వామి సేవా సమితి, కమిటీ సభ్యులు ఎం.వీ.సుబ్రహ్మణ్యం, వై.కామేశ్వరరావు, ఎం.సతీష్, ఎం.సుబ్బారావు, వెంకటేశ్వర్లు, శివసాయికుమార్, గోపి, కిషోర్, రాంప్రసాద్, బీ.సురేష్, సత్తిబాబు, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

*సారపాక, ప్రభాతవార్త :*



భవన నిర్మాణ కార్మిక సంఘం పెయింటర్ యూనియన్ సమావేశం సారపాక సీఐటీయూ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా సంఘ గౌరవ సలహాదారుడు బత్తుల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ .. భవన నిర్మాణ కార్మికులకు ఇసుక లేక పని దొరకడం లేదని, ఆ కుటుంబాలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన చెందారు. లేబర్ ఇన్సూరెన్స్ కార్మికులకు రావాల్సిన ఇన్సూరెన్స్ డబ్బులు సకాలంలో రాకుండా అధికారులు చిన్న చిన్న వాటిని పరిష్కారం చేయకుండా పెండింగ్‌లో పెట్టి కార్మికులకు ఇన్సూరెన్స్ డబ్బులు రాకుండా దూరం చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర లేబర్ ఇన్సూరెన్స్ బోర్డు అధికారులు, దీనిపై దృష్టి పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు సంగెం శ్రీను, కోశాధికారి తోట మల్లయ్య, సీ.హెచ్.రమణయ్య, ఒర్సు పండి, బిక్కి నూన్నె వెంకన్న, అనుమ, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎద్దు దాడిలో వ్యక్తి మృతి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండల పరిధిలోని కే.రేగుబల్లి గ్రామానికి చెందిన కొర్సా వెంకటేష్ (47) అనే వ్యక్తి శనివారం జరిగిన ఎద్దు దాడి చేసిన ప్రమాదంలో అక్కడిక్కడే మృతిచెందాడు. మృతుడు వెంకటేష్ సోదరుడు పుల్లయ్య ఇచ్చిన ఫిర్యాదులోని వివరాలు ఈ విధంగా ఉన్నాయి. కే.రేగుబల్లి గ్రామానికి చెందిన కొర్సా సీతయ్య అనే వ్యక్తి తన ఎద్దును టేకులపల్లి గ్రామానికి చెందిన ఒక వ్యక్తికి అమ్మాడు. ఆ ఎద్దును గోదావరి నది దాటించుటకు మృతుడు వెంకటేష్‌ను కూలీగా తీసుకుని వెళ్ళాడు. ఈక్రమంలో గోదావరి నది దాటించుటకు తీసుకుని వెళ్తుండగా ఒక్కసారిగా ఎద్దు వెంకటేష్‌పైకి దూసుకుని వచ్చి కింద పడేసింది. తరువాత గుండెల మీద, కడుపు మీద తొక్కడంతో పక్కన ఉన్న వారు ఆ ఎద్దును ఆపుటకు ప్రయత్నించగా వారి మీదకు కూడా దూసుకుని రావడంతో వారు భయపడి పారిపోయారు. కింద పడ్డ వెంకటేష్‌ను తీవ్రంగా ఎద్దు గాయపరచడంతో అక్కడిక్కడే మృతిచెందాడు. జరిగిన సంఘటనపై మృతుడు అన్నయ్య పుల్లయ్య ఫిర్యాదు మేరకు దుమ్ముగూడెం ఎస్సై గణేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వాడవాడలా ఘనంగా హనుమాన్ జన్మదిన వేడుకలు

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*

హనుమాన్ జన్మదినం సందర్భంగా మండలవ్యాప్తంగా ఉన్న పలు అభయాంజనేయ స్వామి ఆలయాల్లో శనివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. నాగినేనిప్రోలురెడ్డిపాలెం అభయాంజనేయ స్వామి ఆలయంలో తెల్లవారుజాము నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహిచారు. కొత్తూరు ఆంజనేయపురం హనుమాన్ జయంతి కార్యక్రమం కొత్తగా నిర్మించిన ఆంజనేయస్వామి మందరింలో గ్రామస్తుల సహకారంతో హనుమాన్ చాలీసా స్వామి వారికి అభిషేకం, అన్నదానికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. విశ్వహిందూ మహాజన్ భారత్ ఈ యొక్క కార్యక్రమం నిర్వహించడం జరిగింద.ఇ వాస్తు సిద్ధాంతి కుకునూరు రమేష్ అన్నదాన కార్యక్రమానికి బియ్యం 50 కేజీలు, పూర్తి సహాయ సహకారాలు అందించారు. ఇందులో వెలిశెట్టి పిచ్చినాయుడు, బొంతపల్లి రాము, పప్పుల జయ సాయిరాం, ఫోటోగ్రాఫర్ వంశీ, ఆదిరెడ్డి, కే.రామారావు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి ఆలయంలో తెల్లవారుజామున నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిచారు. ఆలయ్లో అంజన్న భక్తులతో కిటకిటలాడాయి.



## ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన రాము

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*

జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్‌ను కాంగ్రెస్ పార్టీ పెనుపాక నియోజకవర్గం సోషల్ మీడియా కో.ఆర్డినేటర్ దునుకు రాము శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పినపాక నియోజకవర్గంలో పలు పరిశ్రమలు ఉన్నప్పటికి స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించకపోవడం వారికి సరైన ప్రాధాన్యత ఇవ్వకపోవడం నిరుద్యోగులు పెరిగిపోవడం వంటి అంశాలపై చర్చించారు. దానికి గ్రామాల వారీగా కమ్యూనికేషన్ స్కిల్స్ ఏర్పాటు చేసుకోవాలని, తద్వారా నిరుద్యోగ యువత పెడదారి పడకుండా, సామాజిక నైపుణ్యం వెలికి తీసే విధంగా క్రీడలు క్రమశిక్షణతో కలిగిన విద్యపై దృష్టి సారించి కమ్యూనికేషన్ స్కిల్స్ అభివృద్ధి పరుచుకుని ఉన్నత స్థాయిలో ఉండే విధంగా యువతను ప్రోత్సహించే విధంగా చేసుకుంటే బాగుంటుందని రోహిత్‌రాజ్‌కు వివరించారు.

## అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు వలంటీర్లకు మరింత పవర్స్

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*

బూర్గంపహాడ్ మండలంలో అక్రమ ఇసుక, మట్టి, రవాణా అరికట్టేందుకు వలంటీర్లకు మరింత పవర్స్ ఇచ్చి నిఘా పెంచామని తహసిల్దార్ పేర్కొన్నారు. ఆసక్తి గల యువకులు, స్థానికులు వలంటీర్లుగా సర్వ హక్కులు కల్పించి వారికి ఐడికార్డులు కూడా ఏర్పాటు చేసి అక్రమ ఇసుక, మట్టి, రవాణా చేస్తున్నట్టు సమాఆరం అందితే వారిని నేరుగా పట్టుకుని తహసిల్దార్ కార్యాలయానికి తీసుకురావచ్చునని సూచించారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన ద్వారా ఆహ్వానం పలికారు. రెవెన్యూ సిబ్బంది తక్కువగా ఉన్నందున స్వచ్ఛందంగా వాలంటీర్లుగా రెవెన్యూ సిబ్బందితో పాటు పని చేయవచ్చునని తెలిపారు. సోమవారం రోజున వారికి గుర్తింపు కార్డులు అందజేసి అక్రమ ఇసుక, గ్రావెల్ రవాణా మండలంలో ఎక్కడ లేకుండా చేసేందుకు సన్నాహాలు చేస్తామని పేర్కొన్నారు.

## అక్రమ ఇసుకపై రెవెన్యూ శాఖ మెరుపు దాడి

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



బూర్గంపహాడ్ మండలం సంజీవరెడ్డి మొరంపల్లి మధ్యలో నాలుగు ఇసుక ట్రాక్టర్‌లను బూర్గంపహాడ్ తహసిల్దార్, రెవెన్యూ సిబ్బంది పట్టుకున్నారు. అక్రమ ఇసుక, మట్టి రవాణా చేస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, చర్యలు తప్పవని హెచ్చరించారు.

## మూతపడిన ప్రతి పాఠశాలను తెరిపించాలి

### -టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నన్నెబోయిన తిరుపతి

*హనుమకొండ ఎడ్యుకేషన్,మే 01, ప్రభాతవార్త :*

రాష్ట్రంలో మూతపడిన ప్రతి పాఠశాలను తెరిపించాలని టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి డిమాండ్ చేశారు. శనివారం తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఏ.వెంకట్‌రెడ్డిను కలిసి మూతపడిన ప్రతి పాఠశాలను తెరిపించే విధంగా కార్యాచరణ చేపట్టాలని వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ .. గడిచిన పది సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో సుమారు 6వేల పాఠశాలలు మూసి వేయపడ్డాయని, అలాగే సుమారు 6వేల ఉపాధ్యాయ పోస్టులు డీఈవో పూల్లో పెడుతున్నామనే పేరుతో అనధికారికంగా వాటిని కనుమరుగు చేశారన్నారు. టీపీటీఎఫ్ విద్యా పరిరక్షణ కమిటీ పక్షాన అనేక మార్లు సర్వే నిర్వహించి పాఠశాల మూత వల్ల పేద బలహీన వర్గాల పిల్లలు బడికి దూరమై విద్యను పొందలేకపోతున్నారని, ప్రైవేటు పాఠశాలలో చేర్పినప్పటికి ఆర్థిక భారాన్ని మోయలేకమధ్యలో మానిపిస్తున్నారని అన్నారు. ప్రతి పాఠశలను తెరిపిచేందుకు విద్యార్థులు నమోదు పెంచుటకు జిల్లా, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులతో, ఉపాధ్యాయ సంఘాల నాయకులతో కమిటీలు వేసి ప్రభుత్వం విద్యారంగ ప్రతిష్టతకు తగు చర్యలు చేపట్టాలని కోరారు. మూతపడిన ప్రతి పాఠశాలను తెరిపించుటకు ప్రత్యేక కార్యాచరణను తయారు చేసి షెడ్యూల్ ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ సీనియర్ నాయకులు డాగల సారయ్య, జిల్లా నాయకులు ఇప్పకాయల కుమారస్వామి, బోడచక్రునాయక్, పాలకుర్తి సదానందం, తదితరులు ఉన్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



మధిరరూరల్, జూన్ 1, ప్రభాతవార్త:
మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆత్కూరు గ్రామంలో మాజీ సర్పంచ్ అబ్బూరి సంధ్యారాణి, రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని బీజేపీ రాష్ట్ర కిసాన్‌సెల్ అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డితో కలిసి సంధ్యారాణి ప్రారంభించారు. నిర్వహణ కమిటీ బాధ్యులు మీనుగు శంకర్, వెలగపూడి పూర్ణయ్య, చిన్న కృష్ణ, అంకె అప్పారావు, గ్రామపెద్దలు పెరుమాళ్లపల్లి విజయరాజు, పిక్కిలి స్వామి, వెలగపూడి నాగమల్లేశ్వరరావు, పిక్కిలి పుల్లయ్య, అంకె లక్ష్మణ్‌రావు, అంకె సత్యనారాయణ, అబ్బూరి యూత్ సభ్యులు పాల్గొన్నారు. అలాగే మధిరలోని కల్యాణ వేంకటేశ్వరస్వామి దేవాలయం వద్ద హనుమాన్ జయంతి సందర్భంగా మహాఅన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సిరిపురంలోని భక్తాంజనేయ స్వామి ఆలయంలో పలువురు భక్తులు పూజలు నిర్వహించారు. అనంతరం మహాఅన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. నిర్వాహకులు సైదిరెడ్డి, సాధినేని వెంకటేశ్వరరావు, చావా వేణు, నంబూరు శ్రీనివాసరావు పాల్గొన్నారు. చెరుకుమల్లి వీధిలో వేంచేసియున్న వేణుగోపాలస్వామి గీతామందిరంలో హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పువ్వాళ్ల సాంబశివరావు, కళ్యాణపు సుబ్బారావు, గుర్రం శివ, పావులూరి వెంకటేశ్వరరావు, అంజారావు, మిరియాల వెంకటేశ్వర్లు, మందడపు శ్రీనివాసరావు, శాగం బ్రహ్మారెడ్డి, చిట్టూరి రాజేశ్వరరావు, విజయరాణి, రాజా, కళ్యాణపు లక్ష్మి, గుర్రం యశోద, మిరియాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. అదేవిధంగా సాయిమందిరంలో హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు పబ్బతి వెంకటరవికుమార్, కురువెళ్ల కృష్ణ, శ్రీహరి, పబ్బతి నాగేశ్వరరావు, పబ్బతి సాయి పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## మాయాబజార్‌లో కార్డన్ సెర్చ్



కొత్తగూడెం క్రైం, జూన్ 1 - ప్రభాతవార్త:
టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మాయాబజార్‌లో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ కొత్తగూడెం టౌన్ డీఎస్పీ రెహమాన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. 52 మంది సబ్ డివిజన్ సిబ్బంది కలిసి తనిఖీ నిర్వహించగా మొత్తం 40 బైక్‌లు, 5 ఆటోలు, మదనయం స్వాధీనపర్చుకొని అందులో ఎలాంటి డాక్యుమెంట్లు లేని వాహనాలను స్వాధీన పర్చుకోవడంజరిగింది. ఆ ప్రదేశంలో రౌడీషీటర్లు సస్పెక్ట్ షీటర్లను డీఎస్పీ కౌన్సిలింగ్ నిర్వహించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని అన్నారు. గంజాయి, సైబర్ నేరాలు, రోడ్డు భద్రత గురించి, దొంగతనాలు జరగకుండా చర్యలు గురించి అక్కడున్న ప్రజలతో మాట్లాడి వారిని చైతన్యపర్చారు.

## వడదెబ్బకు కాంట్రాక్టు కార్మికుడు మృతి

రుద్రంపూర్, జూన్ 1 - ప్రభాతవార్త:



రుద్రంపూర్ పంచాయతీ తిలక్‌నగర్‌కు చెందిన మాజీ వార్డు మెంబర్ అంతుడుపుల శివ తండ్రి శంకర్ గురువారం విధుల్లో బఫెర్స్‌ని తయారు చేయడానికి వెళ్తుండగా మార్గమధ్యలో ఎండదెబ్బకు సొమ్మసిల్లి పడిపోయాడు. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు కొత్తగూడెం సింగరేణి ప్రధాన ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో ఖమ్మం కిమ్స్ హాస్పిటల్‌కు శుక్రవారం తలరించారు. శనివారం ఉదయం ఖమ్మం ఆస్పత్రిలో మృతి చెందాడు. దీంతో మృతదేహాన్ని తిలక్‌నగర్‌లోని ఆయన నివాసానికి తీసుకొచ్చారు. శనివారం మాయాబజార్‌లో అంత్యక్రియలు జరిగాయి. ఎండ తీవ్రత ఎకువకవగా ఉండటం వల్ల బయట ఎవరూ తిరగవద్దని, ఉష్ణోగ్రతలు పెరుగుతుండటంతో ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని, ప్రతీ ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని పలువురు సూచించడం జరిగింది.

## అమరవీరులకు నివాళి

కొత్తగూడెం అర్బన్, జూన్ 1 - ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ప్రాణాలర్పించిన అమరవీరులకు మాజీ సీఎం కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు సూచనలతో బీఆర్ఎస్ నాయకులు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి సూచనల మేరకు టీబీజీకేఎస్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ ఆధ్వర్యంలో టీబీజీకేఎస్ కార్పోరేట్ కార్యాలయం నుంచి అమరవీరుల స్తూపం వద్ద కొవ్వొత్తులతో ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కాపు సీతాలక్ష్మి, కూసన వీరభద్రం, తుమ్మ శ్రీనివాస్, రాజయ్య, కేకే శ్రీనివాస్, వేణు, తొగరు రాజశేఖర్, సూరిబాబు తదితరులు ఉన్నార


## విద్యుద్దీపాలంకరణలో కలెక్టరేట్, హెడ్డాఫీస్



కొత్తగూడెం, జూన్ 1 - ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ దశాబ్ది వేడుకల్లో భాగంగా ఐడీవోసీ కలెక్టరేట్ కార్యాలయాన్ని, సింగరేణి హెడ్డాఫీస్‌తో పాటు ప్రభుత్వ



కార్యాలయాలు విద్యుద్దీపాలంకరణలో ముస్తాబు చేశారు. రంగురంగుల విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయడంతో కొత్త శోభను



సంతరించుకున్నాయి.

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో క్రొవ్వొత్తుల ర్యాలీ



నేలకొండపల్లి, జూన్ 1 ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం, దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం రాత్రి నేలకొండపల్లి నందు మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ శ్రేణులు తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ క్రొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. తెలంగాణ అమరవీరుల త్యాగాలకు జోహర్లు అర్పిస్తూ వారు స్థానిక బిఆర్ఎస్ కార్యాలయం నుంచి బయలదేరి గ్రామంలో ప్రదర్శన జరిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, నేలకొండపల్లి పిఏసిఎస్ చైర్మన్ కోటి సైదారెడ్డి, స్థానిక ఎంపిటిసి మెంబర్ శీలం వెంకటలక్ష్మీ, తెలంగాణ ఉద్యమకారులు మరికంటి రేణుబాబు, సాయిని సత్యనారాయణ, గడ్డం గురవయ్య, యల్లయ్య, తోటకూర మురళీ, మండల బిఆర్ఎస్ నాయకులు దేవరశెట్టి వెంకటేశ్వర్లు, ఖమ్మం కాంతారావు, దేవరశెట్టి లక్ష్మణరావు, శీలం శ్రీనివాసరావు, కూరపాటి అప్పారావు, కైలాసపు శ్రీను, రేపాకుల సూరయ్య, చావా వంశీ, పగిడికత్తుల శ్రీకాంత్, సోడెపొంగు ప్రశాంత్, సిద్దు, నాగేంద్రబాబు, రాము, వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పొన్నవరం క్రీస్తు సంఘం ఆర్థిక సాయం



బోనకల్, జూన్ 01, ప్రభాతవార్త
మండల పరిధిలోని గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన నల్లమల్ల చందర్‌రావు, మాణిక్యం, నల్లమల్ల కృష్ణరాజు, స్వర్ణకుమారిలు వారితో పాటు మరో ఇద్దరు గతనెల కోదాడ వద్ద జరిగిన ప్రమాదంలో మృతి చెందారు. బోనకల్ విలేకరి మంద సత్యానందం ద్వారా విషయం తెలుసుకున్న మహిమ ఫౌండేషన్ పొన్నవరం క్రీస్తు సంఘం ఆధ్వర్యంలో మేనమామ పిల్లలు నల్లమల్ల కౌశిక్, కార్తీక్‌లకు ఎన్టీఆర్ జిల్లా పొన్నవరం గ్రామానికి చెందిన మహిమ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బ్రదర్ సురేష్, పొన్నవరం క్రీస్తు సంఘం సేవకులు బ్రదర్ ఆనంద్, హైదరాబాద్ సేవకులు బ్రదర్ కె.కోటేశ్వరరావు, గోవిందాపురం సేవకులు బ్రదర్ ఎం.రాజు ఆధ్వర్యంలో చిన్నారులకు 10 వేల ఆర్థిక సాయం, దుస్తులు అందజేశారు. బ్రదర్ ఆనంద్ సురేష్ మాట్లాడుతూ ఒకే కుటుంబంలో ఆరుగురు మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో క్రీస్తు సంఘం సభ్యులు ఉప్పలూరి మోషే, ఏసుమణి, మేరీ, కుక్కల రమేష్, కుక్కల కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బోనకల్‌కు మిషన్ భగీరథ కష్టాలు


బోనకల్, జూన్ 01, ప్రభాతవార్త



బోనకల్ ప్రజలకు మిషన్ భగీరథ నీటి కష్టాలు వేధిస్తున్నాయి. కాలంతో సంబంధం లేకుండా తాగునీటి కష్టాలు బోనకల్ ప్రజలను తీవ్రంగా వెంటాడుతున్నాయి. రెండు, మూడు రోజుల నుంచి గ్రామంలో మిషన్ భగీరథ నీళ్ల రాక ప్రజలు పడుతున్న అవస్థలను గుర్తించకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చేతిపంపుల్లోనూ నీరు అడుగంటిన పరిస్థితులు నెలకొన్నాయి. అధిక ఎండలతో నీళ్ల రాక ప్రజల కష్టాలను పట్టించుకునే నాధుడే లేడా అంటూ గ్రాస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బోనకల్ పంచాయతీలో ప్రజలకు ప్రధాన తాగునీటి ఆధారం మిషన్ భగీరథ నీటి పథకం. ఈ మిషన్ భగీరథ నీళ్ల రెండు రోజుల వస్తే మూడు రోజులు రావడం లేదు. దీనిపై ఏ ఒక్క అధికారి కూడా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల తాగునీటి సమస్యపై ఏ ఒక్క పార్టీ నాయకులు గాని, ప్రజాప్రతినిధులు గాని పట్టించుకోవడం లేదంటూ ప్రజలు మండిపడుతున్నారు. ఓట్ల కోసం అయితే నాయకులు మధ్య పెట్టి ప్రజల ఓట్లను దండుకోవడానికి వస్తారు తప్ప గ్రామంలో తాగునీటి కోసం ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఎవరూ పట్టించుకోరా అని ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి మిషన్ భగీరథ నీళ్లను గ్రామస్తులకు అందేవిధంగా కృషి చేయాలని కోరుతున్నారు.

## అమరవీరులకు ఘన నివాళి

లక్ష్మీదేవిపల్లి, జూన్ 1 - ప్రభాతవార్త:



తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ అమరవీరులకు అర్పిస్తూ గన్‌పార్క్ అమరవీరుల స్థూపం నుంచ ట్యాంక్ బండ్ అమరవీరుల స్థూపం వరకు కొవ్వొత్తుల ర్యాలీ జరిగింది. ఎమ్మెల్సీ తాతా మధు, సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్‌లు పాల్గొని నివాళులర్పించారు.

# మండలంలో వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు

## - జై హనుమాన్... జై శ్రీరాం అంటూ నినాదాలు- పలుచోట్ల అన్నప్రసాద వితరణ





**జూలూరుపాడు, జూన్ 1 - ప్రభాతవార్త:** మండలంలో శనివారం హనుమాన్ జయంతి వేడుకలను అత్యంత వైభవంగా జరుపుకున్నారు. మండలంలోని వెంగన్నపాలెం, జూలూరుపాడు, పాపకొల్లు, పడమటి నర్సాపురం, కాకర్ల, గుండెపుడి, అనంతారం, సూరారరం తదితర గ్రామాల్ల హనుమాన్ జయంతి వేడుకలను ఆయా గ్రామాల్లోని దేవాలయాల వద్ద నిర్వహించారు. ఆలయ పూజారులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారులచే ప్రత్యేక పూజలతో పాటు హోమం నిర్వహించారు. అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున అన్నప్రసాద వితరణ చేశారు. పాపకొల్లులో ఉదయం సుప్రభాత సేవ, పంచామృతాభిషేకం, అన్నదానం చేశారు. ముందుగా గ్రామంలో భక్తులంతా కలిసి శోభాయాత్ర నిర్వహించారు. పడమటి నర్సాపురం రామాలయంలో ప్రత్యేక పూజలు అనంతరం వైదేహి సేవా సమితి ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా 108 సార్లు పటించారు. దేవాలయాల వద్ద జైశ్రీరామ్... జై హనుమాన్ అంటూ నినాదాలు చేశారు. పాపకొల్లు ఆలయ కమిటీ చైర్మన్ కొదుమూరి కోటేశ్వరరావు, నవీన్ రాథోడ్, శ్రీనివాసచారి, శ్రీధర్ నరసింహారావు, దుద్దుకూరి కృష్ణప్రసాద్, వెంకటయ్య, అప్పారావు, ఆలయ పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

# గణేష్ టెంపుల్‌లో ఘనంగా హనుమాన్ జయంతి

## - కనుల పండువగా స్వామివారి కల్యాణం







**కొత్తగూడెం మున్సిపాలిటీ, - ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలోని ఎంజీరోడ్‌లో ఉన్న శ్రీ విజయవిఘ్నేశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణంలోని శ్రీ వీరాంజనేయస్వామి ఉపాలయంలో శ్రీహనుమజ్జయంతి పర్వదినం పురస్కరించుకొని ప్రత్యేక పూజలు చేశారు. త్రయాహ్నిక కార్యక్రమాల్లో భాగంగా రెండవ రోజు శనివారం ఉదయం ఆరు గంటలకు ఆంజనేయస్వామికి విశేష పంచామృత ఫలరసాభిషేకం, ప్రత్యేక పుష్పాలంకరణ, నాగవల్లి దళార్చన, ఉదయం 9 గంటలకు ఆంజనేయస్వామివారి హోమం, సుందరకాండ, 58వ సర్గ హోమం, మహాపూర్ణాహుతి అనంతరం తీర్థప్రసాద వినియోగం, ఉదయం 10 గంటలకు శ్రీ అభయాంజనేయ స్వామి వారికి శ్రీ సువర్చలా అమ్మవారిని ఇచ్చి స్మార్తాగమ సంప్రదాయంగా కల్యాణ మహోత్సవం, తీర్థ ప్రసాద వినియోగం జరిగింది. సాయంత్రం 6.30 గంటలకు స్వామివారిని, అమ్మవారిని ఒంటె వాహనంపై ఊరేగింపు చేశారు. ఈ కార్యక్రమంలో ఈవో సులోచన దంపతులు, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## మైన్స్, డిపార్ట్‌మెంట్‌లోల సమస్యలపై జీఎంకు వినతి



**రుద్రంపూర్, జూన్ 1 - ప్రభాతవార్త:** సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని సత్తుపల్లి, జేవీఆర్‌వోసీ, ఈపీ, సీహెచ్‌పీ, మైన్స్, డిపార్ట్‌మెంట్లలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ ఆధ్వర్యంలో ఏరియా జీఎం శాలెంరాజును కలిసి వినతి పత్రాన్ని అందించారు. జేవీఆర్‌వోసీపీ నుంచి మద్యాహ్న భోజనం వస్తుందని, ఈపీ, సీహెచ్‌పీ ఉద్యోగులు వివిధ ప్లేసులలో ఉండటం వల్ల వారికి భోజనం అందించడానికి, జేవీఆర్ ఓసీ క్యాంటీన్‌లో ప్యాకింగ్ చేసి పంపడం మూలానా యాజమాన్యానికి, కొంత ఖర్చు వస్తుందేమో కానీ, సమయం మిగులుతుందని, నిన్నటి వరకు యాజ మాన్యం ప్యాకింగ్ చేసి ఇవ్వడం మూలాన యాజామాన్యానికి కొంత ఖర్చు వస్తుందేమో కానీ, సమయం మిగిలుతుందని, నిన్నటి వరకు యాజ మాన్యం ప్యాకింగ్ చేసి ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డీవైజీ ఎం శివకేశవులు, పిట్ కార్యదర్శులు గోప్పు కుమారస్వామి, చిలక రాజయ్య, ఎండీ సత్తార్‌పాషా, మోహన్‌రెడ్డి, సీహెచ్‌సాగర్, బ్రెజర్ భీముడు, కార్యదర్శి విప్లవరెడ్డి, సకినాల సమ్మయ్య, కొమరయ్య, వసంత్, లక్ష్మణ్ రావు, లెనిన్‌బాబు, అమర్‌లాల్, మల్లికార్జున్, మురళి, పాల్గొన్నారు.

## 36వ వార్డులో హనుమాన్ జయంతి



**కొత్తగూడెం అర్బన్, జూన్ 1 - ప్రభాతవార్త:** మున్సిపాలిటీ పరిధిలోని 36వ వార్డులో హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహించారు. భీమా శ్రీధర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసి భక్తులకు అన్నదానం చేశారు.

## సింగరేణి ఎస్ఎస్‌వోగా వంగాలశ్రీనివాసరావు

**రుద్రంపూర్, జూన్ 1 - ప్రభాతవార్త:**



సింగరేణి కొత్తగూడెం ఏరియా సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్‌గా వంగాల శ్రీనివాసరావు శనివారం బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం జీకేవోసీ సేఫ్టీ ఆఫీసర్‌గా పనిచేస్తున్న ఆయన మణుగూరులో సెక్యూరిటీ ఆఫీసర్‌గా పనిచేసిన అనుభవం ఉంది. సెక్యూరిటీ సిబ్బంది, పలువురు అభినందనలు తెలిపారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## నేడు కలెక్టరేట్‌లో రాష్ట్ర అవతరణ వేడుకలు

**కొత్తగూడెం కలెక్టరేట్, జూన్1 - ప్రభాతవార్త:** రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తెలిపారు. తెలంగాణ ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకొని కొత్తగూడెం ప్రగతిమైదానంలో ఆదివారం ఉదయం 8.40కు అమరవీరులకు పుష్పాంజలి ఉంటుందన్నారు. అనంతరం ఐడీఓసీ (కలెక్టరేట్)లో ఉదయం 9గంటలకు కలెక్టర్ ప్రియాంక ఆల జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారన్నారు. పోలీసుశాఖ గౌరవ వందన సమర్పణ ఉంటుందన్నారు. వేడుకలను ఉద్దేశించి కలెక్టర్ ప్రసంగిస్తారని తెలిపారు.

## ట్రైనీ ఐపీఎస్‌కు వీడ్కోలు



**లక్ష్మీదేవిపల్లి, జూన్ 1 - ప్రభాతవార్త:** గత మూడు నెలలుగా లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్‌లో ట్రైనీ ఐపీఎస్‌గా శిక్షణ విధులు నిర్వహించి హైదరాబాద్‌కు తిరిగి వెళ్తున్న ట్రైనీ ఐపీఎస్ విక్రాంత్ కుమార్ సింగ్‌ను ఎస్సై రమణారెడ్డి, సిబ్బంది ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. శాలువ కప్పి సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు.

## అమ్మవారి ఆలయానికి రూ.20 వేలు విరాళం



**లక్ష్మీదేవిపల్లి, జూన్ 1 - ప్రభాతవార్త:** జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షురాలు, శ్రీనగర్‌కాలనీ సీనియర్ ఎంపీటీసీ కొల్లు పద్మ, కొండలరావు దంపతుల పెద్ద కుమారుడు సంపత్‌కుమార్, పావనీల ముద్దులబాబు కొల్లు కియాన్స్ రెండవ పుట్టిన రోజు సందర్భంగా ఆలయానికి విరాళం అందజేశారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని దంతెవాడలో ఉన్న శక్తిపీఠాల్లో ఒక్కటైన దంతేశ్వరి అమ్మవారిని దర్శించుకొని అక్కడ ఆలయం అభివృద్ధి కోసం ఆలయ పెద్దలకు రూ.20 వేలు అందించారు.

## రాంబాబును పరామర్శించిన కొత్వాల

**పాల్వంచ క్రైం, జూన్ 1 - ప్రభాతవార్త:**



పాల్వంచ నవభారత్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా నాయకుడు నిమ్మల రాంబాబును డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు పరామర్శించారు. పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, పెద్దమ్మగుడి గుడి మాజీ డైరెక్టర్ ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు, కాంగ్రెస్ నాయకులు మాలోత్ కోటిలు పాల్గొన్నారు.

## విద్యుత్ అలంకరణలతో కలెక్టరేట్‌కు నూతన శోభ

కొత్తగూడెం కలెక్టరేట్, జూన్1 - (ప్రభాతవార్త):

తెలంగాణ ఆవిర్భావ వేడుకలకు ఐడీఓసీ (కలెక్టరేట్)కు చేసిన విద్యుత్ దీపాలంకరణలతో కార్యాలయం నూతన శోభను సంతరించుకుంది. ఆదివారం కలెక్టరేట్‌లో వేడుకలను ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు. దీనిలో భాగంగా చేసిన విద్యుత్ దీపాలంకరణలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

## క్రాస్ రోడ్ లో చేతి పంపునకు మరమ్మతులు



కామేపల్లి, జూన్ 1 (ప్రభాతవార్త):

ఇల్లందు ఖమ్మం ప్రధాన రహదారిలో కామేపల్లి క్రాస్ రోడ్డు వద్ద చేతి పంపుకు శనివారం మరమ్మత్తు పనులు నిర్వహించారు.పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ బి.తారా దేవి, కార్యదర్శిని పెండ్ర అనిల్ కుమార్ ఆధ్వర్యంలో బోర్ మెకానిక్ ఎర్రబోయిన లక్ష్మీనారాయణ రిపేర్ పనులు నిర్వహించారు.బోరు రిపేరకు గురికావడంతో మరమ్మతులు నిర్వహించారు.దీంతో కామేపల్లి,ఆర్‌కెపురం, ఊట్కూర్,తాళ్లగూడెం, పింజరమడుగు,జోగ్గూడెం, క్రాస్ రోడ్ ప్రజలతోపాటు,, ప్రయాణికులు, వాహనదారుల నీటి ఇబ్బందులు తొలగిపోయాయి.ఈ రిపేరు పనులలో పంచాయతీ కార్యదర్శి అనిల్ కుమార్ తో పాటు ఆటో డ్రైవర్లు చిప్పలపల్లి పుల్లయ్య, ఆరుద్ర బ్రహ్మం, గ్రామస్తులు మార్కపూడి రాంబాబు, బండి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలి



చంద్రుగొండ, జూన్ 1 - (ప్రభాతవార్త):

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలని ఎంపీడీవో అశోక్ అన్నారు. చంద్రుగొండ ఎంపీడీవో కార్యాలయంలో బడిబాట కార్యక్రమంపై లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులు, హెచ్ఎంలతో నిర్వహించిన సమావేశంలో ఎంఈవో సత్యనారాయణ మాట్లాడుతూ... ఈ నెల 3 నుంచి 19వ తేదీ వరకు మండలంలోని అన్ని ఆవాస ప్రాంతాల్లో బడిబాట కార్యక్రమంన ఇర్వహించాలని, ఐదేళ్ల నిండిన పిల్లలను గుర్తించి సమీపంలోని ప్రభుత్వ పాఠశాలల్లో జాయిన్ చేయించాలని అన్నారు. బడి బయట పిల్లలను వారి వయస్సు తగిన తరగతుల్లో చేర్పించాలని హెచ్ఎం కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న ఉచితపాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, ఏకరూప దుస్తులు, మౌలిక వసతులు, డిజిటల్ విద్య, ఉపకార వేతనాలు, మధ్యాహ్న భోజనం గురించి వివరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో నిర్మలాజ్యోతి, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సమ్మక్క, మండల నోడల్ అధికారి సత్యనారాయణ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సుజాత, హెచ్ఎంలు, సీఆర్పీలు పాల్గొన్నారు.

## రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య

మధిరరూరల్, జూన్ 1, (ప్రభాతవార్త):



గుర్తుతెలియని రైలు కింద పడి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మధిరలోని రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి సమీపంలో శనివారం చోటుచేసుకుంది. మండల పరిధిలోని దెందుకూరు గ్రామానికి చెందిన కొల్లూరు శ్రీనివాసరావు(54) గుర్తుతెలియని రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. జీఆర్పీ ఎస్ఐ పి.భాస్కర్‌రావు కేసుదు నమోదుచేయగా జీఆర్పీ ఇన్‌చార్జ్ ఎస్.వేణుగోపాల్‌రెడ్డి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## కల్తీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను అరికట్టాలి




జూలూరుపాడు, జూన్ 1 - (ప్రభాతవార్త):

అఖిలభారత రైతు సంఘం ఆధ్వర్యంలో కల్తీ విత్తనాలు కల్తీ ఎరువులు, కలీనత పురుగు మందులు నిషేధించాలని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అఖిలభారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో మండల తహసీల్దార్‌కు శనివారం వినతి పత్రం అందించారు. అఖిలభారత రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకుడు ఎస్‌కే ఉమర్ మాట్లాడుతూ... రైతులు నకిలీ పురుగుమందులు నకిలీ విత్తనాలతో రైతులు పంటలు నష్టపోతున్నారని, ప్రభుత్వం కల్తీ విత్తనాలు, ఎరువులు పురుగు మందులను మార్కెట్‌లోకి రాకుండా అరికట్టాలన్నారు. నకిలీ విత్తనాలు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. రైతుల రుణాలను మాఫీ చేయాలని రైతులకు బ్యాంకుల ద్వారా సొసైటీల ద్వారా విత్తనాలు , ఎరువులు సప్లై చేయాలని కోరారు. వల్లోజి రమేష్, కూరాకుల నరసిం హారావు, కల్తి రామయ్య, కల్తీ నరసింహారావు, జాటోత్ నరసింహారావు, బత్తుల గోపాలరావు, నరసింహారావు పాల్గొన్నారు.

## పొంగులేటిపై చేస్తున్న విషప్రచారాన్ని ఖండిస్తున్నాం

### - ప్రజాదరణను ఓర్వలేకనే ఈ పసలేని ఆరోపణలు

### - పొంగులేటి శ్రీనన్న వీరాభిమాని ఆవుల మధు

పాల్వంచ అర్బన్, జూన్ 1 - (ప్రభాతవార్త):



మంత్రి పొంగులేటి శ్రీనన్నపై ఇటీవల కొందరు కావాలని అసత్య ప్రచారం చేస్తున్నారు. శ్రీనన్న అంటేనే కులమతలాల రహితంగా అందరినీ ఆదరించి కుటుంబంలో ఒక సభ్యునిగా గౌరవించే వ్యక్తి అని అన్నారు. ఆయనకు వస్తున్న ప్రజాదరణను ఓర్వలేని కొందరు కోవర్టులు, తల్లి పాలు తాగి రొమ్మును గుద్దే చిల్లర నాయకులు, ఫేక్ పేర్లతో, కొన్ని కులాల పేర్లు పెట్టి శ్రీనన్నను అప్రతిష్టపాలు చేయాలని చూస్తున్నారు. ఆయన ఎటువంటి వారు, ఆయన వ్యక్తిత్వం తెలిసిన వారందరికీ తెలుసు నని అన్నారు. అన్నా అంటే నేనున్నాను అని పలికే మహోన్నతమైన, ఆపదలో ఆపద్భాంధవుడుగా ఉన్న వ్యక్తిపై నీచపు ఆరోపణలు మాను కోవాలని తెలిపారు. శ్రీనన్నపై జరుగుతున్న విషప్రచారాన్ని ఖండిస్తూ దమ్ము, ధైర్యం ఉంటే పబ్లిక్‌గా వచ్చి వారు చేస్తున్న ఆరోపణలను నిరూపించాలని లేని పక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుం దని, నోరు అదుపు చేసుకోవాలని పొంగులేటి వీరాభిమాని ఆవుల మధు అన్నారు.

## తూకాల్లో మోసాలకు పాల్పడితే కఠినచర్యలు

కొత్తగూడెం కలెక్టరేట్, జూన్1 - (ప్రభాతవార్త):



తూకాల్లో మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తూనికలు, కొలతల జిల్లా అధికారి కె.మనోహర్ తెలిపారు. టేకులపల్లి మండలంలోని శనివారం వారాంతపు సంతలో తనిఖీలను నిర్వహించి కూరగాయలు, మాంసం, పండ్ల దుకాణాల్లో తూకాలకు వినియోగిస్తున్న బాట్లను పరిశీలించారు. కొనుగోలుదారులు తూకాలను జాగ్రత్తగా పరిశీలించాలని, తేడాను గమనిస్తే వ్యాపారస్తులను ప్రశ్నించాలని సూచించారు. తూకాలను ఎప్పటికప్పుడు రెన్యూవల్ (సీల్) చేయించుకొని, లైసెన్సులు తీసుకోవాలన్నారు. వినియోగదారులు మోసాలకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను, నిబంధనలను వివరించారు.

## సేవా కార్యక్రమాల్లో శ్రీదేవి నాయక్

రుద్రంపూర్, జూన్ 1 - (ప్రభాతవార్త):

కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు శ్రీదేవినాయక్ సేవా కార్యక్రమాల్లో ముందుంటున్నారు. పక్షవాతంతో బాధపడుతున్న వ్యక్తికి తన సొంత ఖర్చులతో వీల్‌చైర్‌ను అందించి ధాతృత్వాన్ని చాటుకున్నారు. చుంచుపల్లి మండలం ధన్బాద్ పంచాయతీకి చెందిన గట్టు బాబురావుకు పక్షపాతం రావడంతో నడవలేని స్థితిలో ఇబ్బందులు పడుతున్నారు. భార్య ఈశ్వరమ్మ అన్ని తానై ఎంతో కష్టపడి భర్త యోగక్షేమాలు చూసుకుంటోంది. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకుడు జేమ్స్ సునీల్ ఆదేశానుసారం శ్రీదేవినాయక్ శుక్రవారం రాత్రి ఈ వీల్‌చైర్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో జేమ్స్ సునీల్, బైపల్లి శంకర్, బైపల్లి సూరి, పొట్టి శ్రీరాములు, ప్రేంకుమార్, కీర్తి కుమార్, నాగేష్, నందన్, కీర్తి రవీందర్‌లు పాల్గొన్నారు. ---




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ**

## హనుమాన్ జయంతి సందర్భంగా పలు దేవాలయాల్లో పూజలు చేసిన కొత్వాల



పాల్వంచ, జూన్ 1 - (ప్రభాతవార్త):

హనుమాన్ జయంతి సందర్భంగా పాల్వంచ పట్టణంలోని పలు దేవాలయాల్లో డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు ప్రత్యేక పూజలు చేశారు. పట్టణ పరిధిలోని పాత పాల్వంచ



ఆంజనేయస్వామి దేవాలయంలో, స్థానిక అయ్యప్పస్వామి దేవాలయ ప్రాంగణంలోని ఆంజనేయస్వామి దేవాలయంలో, స్థానిక గట్టాయిగూడెంలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో, కేటీపీఎస్ రాధాకృష్ణ దేవాలయంలోని ఆంజనేయస్వామి దీక్షా పరులకు ఇరుముడి కట్టు కార్యక్రమాల్లో కొత్వాల పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాల్వంచ అయ్యప్పస్వామి దేవాలయంలో సుమారు వెయ్యి మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కేటీపీఎస్ రాధాకృష్ణ దేవాలయంలో, గట్టాయిగూడెం దేవాలయాల్లో కూడా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. పూజారులు బృందావనం నర్సింహామూర్తి, వేణు అయ్యగారు ప్రత్యేక పూజలు చేశారు. దేవాలయ కమిటీ సభ్యులు బండెల శ్రీనివాస్, కనగాల రాంబాబు, మేడిది సంతోష్‌గౌడ్, మిర్యాల కమలాకర్, కాల్వ భాస్కర్‌రావు, వేమారెడ్డి, మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు, మాలోత్ కోటి నాయక్, మల్యాల నాగేందర్, బాలాజీ, కబీర్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి ఆలయంలో ఆంజనేయస్వామికి పంచామృతాభిషేకం

పాల్వంచ రూరల్, జూన్ 1 - (ప్రభాతవార్త):



మండలంలోని పెద్దమ్మతల్లి ఆలయంలో హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ఆంజనేయ స్వామివారికి పంచామృతాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా నీరాజనం, మంత్రపుష్పం ఘనంగా చేశారు. హనుమాన్ మాల ధరించిన స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

-

# అన్నదాత పొలంబాట

**జోరందుకున్న వ్యవసాయ పనులు**

**దుక్కులు దున్నడంలో బిజీ బిజీ**

**తొలకరికోసం ఎదురుచూపులు**

**పత్తి, వరి పంటకు ప్రాధాన్యం**

కరకగూడెం,ప్రభాతవార్త:

రైతులు వానాకాలం సాగుకు సన్నద్ధమవ ుతున్నారు.రోహిణి కార్తెలోనే చినుకులు కురవడంతో పొలం బాట పట్టారు.వేసవి దుక్కులు దున్నుతూ పొలాలను సిద్ధం చేసుకుంటున్నారు. మండలంలో పత్తి ,కంది, మినుము, పెసర, వరి తధితర పంటలు సాగు చేస్తున్నారు.భూమి దున్ని వేడి చల్లారిన తరువాత విత్తనాలు విత్తితే ఆశించిన స్థాయిలో పంట పెరుగుదల ఉంటుందని వ్యవసాయ అధికారులు పేర్కొంటున్నారు




**వేసవి దుక్కులతో ప్రయోజనాలు**

వేసవి దుక్కుల వల్ల ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయని,కర్బన్ శాతం నీటిని నిలుపుకునే శక్తి పెరుగుతుందని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు. లోతుగా దున్నడం ద్వారా నేల పొరల్లో దాగిన పురుగులు వాటి గుడ్ల సమదాయాలు,నిద్రావస్థలో ,కోశస్థ దశలో ఉన్న చీడ పీడలు,శిలీంద్రాలు.కలుపు మొక్కల విత్తనాలు మట్టితో పాటు పైకి వచ్చి అదిక ఉష్ణోగ్రతల వేడివల్ల నాశనమవుతాయి.వాటిని పక్షులు తినడం వల్ల అవి అంతరించి పోయే అవకాశం ఉంటుంది.శిలీంద్ర బీజాలు మట్టితోపాటే నేలపైకి వచ్చి వ్యాది కలుగ జేసే శక్తి కొల్పోతాయి.తద్వారా వానాకాలం సాగు చేసే పంటలకు తెగుళ్ల,పురుగుల బెడద తక్కువగా వుంటుంది.వాలుకు అడ్డంగా దుక్కులు దున్నటంతో వర్షపు నీటిని పొలంలో ఇంకేలా చేయడంతో పాటు,పొలం కోతకు గురికాకుండా నివారించ వచ్చు అందుబాటులో ఉన్న పూడిక మట్టిని పొలంలో వేసుకోవడం వల్ల భూమి సారవంతంగా తయారవుతుంది.తొలకరి వానల తరువాత పచ్చిరొట్ట ఎరువులు వేయటం వల్ల తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు పొందే అవకాశం ఉంటుంది.పశువుల ఎరువుతో పాటు ఒండ్రు మట్టి పొలం నిండా చల్లి కలియదున్నుకోవాలి.

**కొయ్యలు కాల్చొద్దు**

వరి కొయ్యలను కాల్చకుండా కలియదున్నడం ద్వారా నేలలో సేంద్రియ కర్బన పదార్ధం పెరిగి పంట దిగుబడికి దోహద పడుతుంది.కర్బన పదార్ధాలు పెరిగినప్పుడు సూక్ష్మజీవులు, వానపాముల జీవన సంతతి వృద్ధి చేసుకొని నేల సారిన్నిపెంచుతాయని వ్యవసాయ అధికారులు పేర్కొంటున్నారు.వ్యర్ధాలు నేలలో కుళ్లిపోవడానికి సింగిల్ సూపర్‌పాస్పెట్ వాడాలి.తద్వారా అవి ముురిగి పంటకు భాస్వరం,ఇనుము,సల్ఫర్ వంటి మూలకాలు అందే అవకాశం ఉంటుంది.ఈ పద్దతి ద్వారా నేలకు టన్ను ఎరువును అందించి నంత ప్రయోజనం చేకూరడంతో పాటు నీటిలో కరగని స్వభావం ఉన్న మూలకాలు సైతం కరిగేలా అనుకూల పరిస్థితులు కల్పిస్తుంది.



## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారి కళ్యాణం కన్ను లపండుగగా సాగి ంది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్ధపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్స వమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర్త నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

# పర్ణశాలకు పోటెత్తిన హనుమాన్ భక్తులు





**-భారీగా హనుమాన్ భక్తులు తరలిరావడంతో కిక్కిరిసిన పర్ణశాల పురవీధులు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త:

హనుమాన్ జయంతి సందర్భంగా దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పర్ణశాలకు శనివారం భక్తులు పోటెత్తారు. ఉదయం నుంచే వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పర్ణశాల పుణ్యక్షేత్రానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా పర్ణశాల పురవీధులు పరిసర ప్రాంతాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. పర్ణశాలలోని శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో హనుమాన్‌భక్తులు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. దేవాలయం పక్కనే ఉన్న పంచవటి కుటీరం, సీతమ్మవారి నారచీరల ప్రదేశం, ఇసుకేసినా రాలనంత హనుమాన్ భక్తులతో నిండిపోయింది.

**-దాసాంజనేయ స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు**

మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో వెలసి ఉన్న శ్రీదాసాంజనేయస్వామి వారి ఆలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవ, విశేష పంచామృతాభిషేకం, 108 తాంబూలాలతో అష్టోత్తర శతనామార్చన, రజిత పుష్పార్చన, సహస్త్ర నామార్చన తదితర కార్యక్రమాలను ఆలయ అర్చకుడు రాజగోపాలాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం స్వామి వారికి సింధూరం లేకుండా ఆకుపూజ నిర్వహించారు. సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం తిరుమల తిరుపతి దేవస్థానంలు, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ధర్మాచార్య స్థానిక లక్ష్మీనగరం గ్రామానికి చెందిన కళాకారుడు పిలకా నాగేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో శ్రీరామరక్షాస్తోత్రం, 11 పర్యాయాలు హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. ఈ కార్యక్రమం పలువురు భక్తులను మంత్రముగ్ధులను చేసింది. అనంతరం ఆలయంలోని అనేకమంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు శిరపు వీరరాఘవరెడ్డి, గుడ్ల శ్రీనివాసరెడ్డి, సుధాకర్, కాగితాల సత్యనారాయణ, తాతారావు, పంపన శివరావు, పంపన వపన్, వాకచర్ల బుజ్జి, పలువురు మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మండల అభివృద్ధికి అన్నివిధాల అండగా ఉంటా

**-మాజీ కేంద్ర మంత్రి బలరాంనాయక్**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



గత కొన్ని రోజుల క్రితం జరిగిన మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధిగా పోటీ చేసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధి పోరిక బలరాంనాయక్ దుమ్ముగూడెం మండలంలో శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న ఆ పార్టీ కార్యాలయంలో ముఖ్యకార్యకర్తలతో సమావేశం అయి మాట్లాడుతూ ... పార్లమెంట్ అభ్యర్ధిగా గెలుపొందితే మండలంలోని అభివృద్ధికి అండగా ఉంటామని, మండలంలోని పలు సమస్యలను పరిష్కరిస్తానని కార్యకర్తలకు హామీ ఇచ్చారు. మండలంలోని నెలకొని ఉన్న ప్రధాన సమస్యల పూర్తి నివేదికను తయారు చేసి అందివ్వాల్సిందిగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరమాచినేని వినీల్‌ను కోరారు. దుమ్ముగూడెం మండలంలోని అంజిపాక గ్రామంలో అంజిపాక ప్రీమియర్ లీగ్ క్రికెట్ ఫైనల్ మ్యాచ్‌కు ముఖ్య అతిధిగా హాజరయ్యేందుకు వచ్చిన బలరాంనాయక్ కొంత సేపు లక్ష్మీనగరం పార్టీఆఫీసులో కార్యకర్తలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు శిరపు అప్పలరెడ్డి, నటరాజ స్వామి, సందీప్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## 3,4 తేదిల్లో జరగాల్సిన జెఎన్టీయూ చివరి సెమిస్టర్ పరీక్షా కేంద్రం మార్పు

**దరిపెల్లి అనంతరాములు కాలేజీలో పరీక్షలు**

ఖమ్మం విద్యావిభాగం, జూన్ 1, ప్రభాతవార్త:

స్థానిక పొన్నేకల్‌లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఖమ్మం పార్లమెంటరీ ఎన్నికల కౌంటింగ్ ఈనెల 4న జరుగుతున్న దృష్ట్యా ఈ నెల 3,4 తేదిల్లో జరగాల్సిన జెఎన్టీయూ చివరి సంవత్సరం సెమిస్టర్ పరీక్షా కేంద్రాన్ని, ఖమ్మం రూరల్ మండల పరిధిలో గల దరిపెల్లి అనంతరాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌కి మార్చినట్లు ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గం రిటర్నింగ్ ఆఫీసర్ జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో పరీక్ష రాసే స్వర్ణభారతి ఇంజనీరింగ్ కాలేజ్, ప్రియదర్శిని ఇంజనీరింగ్ కాలేజ్ ఫర్ ఉమెన్, బొమ్మక కాలేజ్ ఆఫ్ ఫార్మసీ, కళాశాల యాజమాన్యాలు, విద్యార్థులు ఇట్టి విషయాన్ని గమనించాలని ఆయన తెలిపారు. మిగతా పరీక్షలు యదావిధిగా శ్రీ చైతన్యకాలేజీలో జరుగుతాయని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# విద్యా సంస్థల్లో యూనిఫామ్,షూ,బుక్స్ వంటివి అమ్మకాలు చేయవద్దు

### పిడిఎస్‌యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్

**ఖమ్మం విద్యావిభాగం, జూన్ 1, ప్రభాతవార్త:**

ప్రైవేట్ స్కూల్స్‌లో యూనిఫామ్, షూస్, బెల్ట్‌లను స్టేషనరీ పుస్తకాలు వంటివి అమ్మడం నిషేదం అని హైద్రాబాద్ విద్యాశాఖ అధికారులు రిలీజ్ చేసిన సర్క్యులర్‌ను ఖమ్మంజిల్లాలోని జారీ చేయాలని పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ అన్నారు. అలాగే అధిక ఫీజు దోపిడిని అరికట్టాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్‌యు ఖమ్మం జిల్లా కమిటి ఆధ్వర్యంలో విద్యాశాఖ అధికారి సోమశేఖర్ శర్మ గారికి శనివారం వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త విద్యాసంవత్సరం ప్రారంభమైందని ఇప్పటికే ఖమ్మంజిల్లాలోని కార్పొరేట్, ప్రైవేట్ స్కూళ్లలో ఫీజులు 30శాతం నుండి 50శాతం వరకు పెంచుతుంటే అధిక ఫీజులపై కట్టడి చేయాల్సిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విద్యాశాఖ అధికారులు మాట కూడా ఎత్తడం లేదని వారిపై ఆవేదన వ్యక్తం చేశారు. బడ్జెట్ ప్రైవేట్ స్కూళ్లలో ఫీజులు కొంత తక్కువ ఉండగా మిగిలిన ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో మాత్రం భారీగానే వసూలు చేస్తున్నాయని ఒక్కొక్క స్కూల్లో క్లాసును బట్టి రూ.50వేల నుంచి లక్ష వరకు యాజమాన్యం ఫీజులు వసూలు పాల్పడుతున్న కూడా జిల్లా అధికారులు పట్టించుకోవడం లేదని వారు మండిపడ్డారు. నేటి బాలలే రేపటి పౌరులు, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేది పాఠశాలలే, కానీ అలాంటి పాఠశాలలే నేడు అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తున్నాయన్నారు.అడ్డగోలుగా ఫీజులు వసూలు



చేస్తున్న పాఠశాల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. తక్షణమే ఖమ్మంజిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి ప్రభుత్వ నిబంధనలను పక్కనపెట్టి అక్రమ వసూళ్లకు తెరతీసే పాఠశాల గుర్తింపు రద్దు చేయడంతో పాటు యూనిఫామ్, షూ, బెల్ట్‌లను అమ్మకూడదు అనే ప్రభుత్వ సర్క్యులేషన్ ఖమ్మం జిల్లా కేంద్రంగా విడుదల చేయాలని లేకుంటే పిడిఎస్‌యు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు తిప్పరపు లక్ష్మణ్, స్టాలిన్, పృథ్వి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్



## అర్చకస్వామి కొత్తలంక వెంకటపతికి ఘన సన్మానం

**ఖమ్మం కల్చరల్, జూన్ 1, ప్రభాతవార్త:**

నగరంలో కమాన్‌బజార్ మధ్య గేటు ఆంజనేయస్వామి గుడిలో ప్రధాన అర్చక స్వాములుగా స్వామి సేవలో తరించి 40 సంవత్సరాలు ఆంజనేయస్వామి వారికి నిత్య కైంకర్యాలు పండుగలు విశేష అలంకరణలు భక్తుల విశేష ఆదరణతో శ్రీ కొత్తలంక వెంకటపతి పదవీ విరమణ చేయు సందర్భంగా వారి భావి జీవితం మంచి ఆరోగ్యంతో సుఖశాంతులతో ఉండాలని పలువురు అధికారులు బందుమిత్రులు భక్తజనులు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈవో శ్రీకాంత్, జగన్‌మోహన్‌రావు, ఆంజనేయులు, ఇన్‌స్పెక్టర్ సమత,కమాన్ బజార్ గాంధీచౌక్ వ్యాపారస్తులు భక్తులు పాల్గొన్నారు.అనంతరం అర్చకస్వామిని ఘనంగా సత్కరించి వారిసేవలను కొనియాడారు.ఇంకా కొన్ని సంవత్సరములు దేవాలయంలో పూజలు నిర్వహించుకొనుటకు అనుమతి ఇవ్వవలసిందిగా ఎండోమెంట్ డిపార్ట్‌మెంట్ వారిని భక్తులు కోరడం జరిగింది. తదుపరి అర్చకులుగా బందకవి శ్రీ సత్య వెంకట రాజారావును నియమించడం జరిగింది.



## భద్రాచలంలో ఘనంగా హనుమజ్జయంతి ఉత్సవాలు

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

భద్రాచలం పట్టణంలో శనివారం హనుమజ్జయంతి ఉత్సవాలు ఘనంగా జరిపారు. పట్టణంలో వివిధ హనుమాన్ దేవాలయాల్లో అర్చకులు ఉదయాన్నే సుప్రభాత సేవ కార్యక్రమాలు నిర్వహించి తమలపాకుల పూజలు, మహానైవేద్యం సమర్పణ వంటి కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. భక్తులు ఆంజనేయస్వామి వారికి వివిధ ప్రీతికరమైన నైవేద్యాలను వండుకునితీసుకుని వచ్చి స్వామి వారికి నివేదన చేసిన అనంతరం భక్తులకు పంచిపెట్టారు. మరికొందరు భక్తులు హనుమాన్ చాలీసా పారాయణం పఠించారు. పట్టణంలోని ఐటిడిఏ రోడ్డులో గల వెంకటేశ్వర కాలనీ 4వ లైన్‌లో వేంచేసి ఉన్న శ్రీఆంజనేయస్వామి వారి సన్నిధిలో శ్రీసీతారామచంద్రస్వామి వారికి కళ్యాణోత్సవం నిర్వహించారు. ఈ వేడుకకు మాజీ కేంద్రమంత్రి, కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ గ్రంథాలయ చైర్మన్ బోగాల శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వేలాదిమంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

**-ఎటపాకలో**

భద్రాచలం పట్టణ శివారు గ్రామమైన ఎటపాక గ్రామంలో శ్రీరామభక్తాంజనేయ స్వామి వారి సన్నిధిలో ఆలయ అర్చకుడు సౌమిత్రి నారాయణచార్యులు హనుమజ్జయంతిని పురస్కరించుకుని వేకువజామునే ఆలయ తలుపులు తెరిచి సుప్రభాత సేవ నిర్వహించారు. అనంతరం తమలపాకుల పూజ, అభిషేకం, భక్తుల గోత్రనామార్చన, స్వామి వారికి మహా నివేదిన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం దాతలు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించగా అధిక సంఖ్యలో భక్తులు శ్రీస్వామి వారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

## అంగరంగ వైభవంగా ఆంజనేయస్వామి వేడుకలు

### వేలాదిగా తరలివచ్చిన భక్తజనసమూహాం

**కార్పొరేషన్, జూన్ 1, ప్రభాతవార్త:**

హనుమాన్‌జయంతిని పురస్కరించుకొని శనివారం వేలాదిగా తరలివచ్చిన భక్త జనసమూహాం సమక్షంలో ఆంజనేయ స్వామి వేడుకలు అంగరంగ వైభవంగా అత్యంత భక్తి శ్రద్దలతో జరుపుకున్నారు. ఖమ్మం నగరంలోని ఎన్‌టిఆర్ సర్కిల్ నుంచి వైరా రోడ్డు మార్గంలో బైపాస్ చైతన్యనగర్ 10వ డివిజన్‌లో నిలువెత్తు ఆంజనేయస్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువజాము నుంచే పురోహితులు మందిరంలో ఉన్నటువంటి విగ్రహాలకు శుద్ధి చేసి పూలు పండ్లు,పూజలతో పాలాభిషేకం నిర్వహించారు. ప్రతి ఏడాది ఆనావాయితితో జరుగుతూ వస్తున్న హనుమాన్‌జయంతి సందర్భంగా 10వ డివిజన్ కార్పొరేటర్ చావా మాధురి నారాయణరావు దంపతుల ఆధ్వర్యంలో సాంప్రదాయ పద్దతిలో జై హనుమాన్ అంటూ పూజలు నిర్వహించారు. గోపురాన్ని శుద్ధిచేసి పాలాభిషేకంతో పూర్తయిన అనంతరం



అక్కడ పూలు ఉంచి పురోహితులు సూచించిన విధంగా ఘనంగా జరుపుకున్నారు.హనుమాన్ చాలిసా పారాయణం కూడా నిర్వహించిన అనంతరం డివిజన్ పరిధిలోని చుట్టుపక్కల నుంచి కుటుంబ సభ్యులు భక్తులు హనుమాన్ జయంతి ఉత్సవాల్లో పాల్గొని కృపకు పాత్రులయ్యారు. మధ్యాహ్నం వరకు జరిగిన పూజ కార్యక్రమం అనంతరం వేలాది మందికి మహాఅన్నదానాన్ని నిర్వహించారు. సాయంత్రం సంధ్యావేళల్లో కూడా రాత్రి వరకు పూజారులు విచ్చేసిన మహిళా భక్తులకు పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## భక్తి ప్రపత్తులతో హనుమాన్ జయంతి వేడుకలు

### స్వామివారి దేవాలయంలో ప్రత్యేక పూజలు

**ఖమ్మం కల్చరల్, జూన్ 1, ప్రభాతవార్త:**



ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఆంజనేయస్వామి దేవాలయాల్లో శనివారం భక్తి ప్రపత్తులతో హనుమాన్ జయంతి ఖమ్మంనగరంలోని పలు ఆంజనేయస్వామి దేవాలయాల్లో జయంతి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఖమ్మం ప్రభాత్‌టాకీస్‌రోడ్డు, శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో హనుమజ్జయంతి సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకములు, విఘ్నేశ్వరపూజ, కళశాలతో విశేష పంచామృత రసాభిషేకం, విశేషాలంకరణ, సిందూరపూజ, నాగవల్లిదళార్చన, మంగళ నీరాజనం మంత్ర పుష్పము, హనుమాన్ చాలీసా పారాయణం అనంతరం తీర్ద ప్రసాద వితరణ జరిగింది. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. అనంతరం మహా అన్నదానం కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీ భక్తాంజనేయ స్వామి వారి దేవాలయంలో ప్రధాన అర్చకుడు బ్రహ్మశ్రీ గట్టు హరీష్‌శర్మ, విష్ణుశర్మ, వంశీకృష్ణ, శ్రీనివాస్, అనిల్‌కుమార్, శ్రీకాంత్ దత్తు, నరేష్, సుధాకర్, ఆశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 6 నుండి 19 వరకు సహకార సంఘాలకు ఎన్నికలు

**ఖమ్మం, జూన్ 1, ప్రభాతవార్త:**

రాష్ట్ర సహకార ఎన్నికల అథారిటీ ఉత్తర్వుల ప్రకారం ఖమ్మం జిల్లాలోని వివిధ సహకార సంఘాలకు ఈ నెల 6 నుండి 19వరకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు జిల్లా సహకార అధికారి సయ్యద్ ఖుర్షీద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 3మత్స్య,1 లేబర్ కాంట్రాక్టు, 3కల్లుగీత సహకార, 1 గొర్రెల సంఘాలకు ఎన్నికలు నిర్వహించనున్నామని ఆయన తెలిపారు. మిగిలిన సంఘాల ఎన్నికలను దశలవారీగా నిర్ణీత గడువు లోపల నిర్వహించనున్నట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికల కోసం తెలంగాణ రాష్ట్ర సహకార సంఘాల చట్టం 1964 ప్రకారం కమిటీ గడువు పూర్తి అవుతున్న సంఘాల వారు 60రోజుల ముందు ఎన్నికల ప్రతిపాదనలు రాష్ట్ర సహకార ఎన్నికల అధారిటికి గాని, జిల్లా సహకార అధికారి గాని సమర్పించాలని ఆయన వెల్లడించారు.




## ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

### -పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 1 :



పినపాక నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని, ప్రతిఒక్క తెలంగాణ పౌరుడు తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో పాల్గొనాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శనివారం మణుగూరులో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ దశాబ్ది వేడుకల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా ఏర్పాట్లు చేసిందన్నారు. అన్ని మండల, కేంద్రాలలో కాంగ్రెస్‌పార్టీ తరుపున జాతీయ జెండాను ఆవిష్కరించి రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని కాంగ్రెస్‌పార్టీ శ్రేణులను కోరారు.

## జైశ్రీఆంజనేయం

### - మణుగూరులో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

### - ప్రత్యేక పూజలు నిర్వహించిన పినపాక ఎమ్మెల్యే పాయం

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 1 :



మణుగూరు మండలంలో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మణుగూరు ఏరియా పీవీకాలనీ క్రాస్‌రోడ్డు నందు శ్రీఅభయాంజనేయస్వామి ఆలయానికి శనివారం భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీంతో ఆలయం వద్ద భక్తజనం పోటెత్తారు. శ్రీఆంజనేయం, జైప్రసన్నాంజనేయం, జైశ్రీరామ్ నామస్మరణతో ఆలయం మార్మోగింది. పినపాక ఎమ్మెల్యే పాయం



వెంకటేశ్వర్లు ఆంజనేయస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. హనుమంతుని దయవలన ప్రజలు సుభిక్షంగా ఉండాలని, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రతిఒక్కరిపై హనుమాన్ దీవెనలు ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. తొలుత హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ఆంజేయస్వామికి పాలాభిషేకం నిర్వహించి ఆశీర్వాదం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## రాష్ట్ర అవతరణ దినోత్సవవేడుకలకు సర్వం సిద్ధం

అశ్వాపురం,జూన్01,ప్రభాతవార్త.

రాష్ట్ర అవతరణ దినోత్సవవేడుకలకు మండల అధికారులు సర్వం సిద్ధం చేశారు. మండలంలోని 24గ్రామపంచాయతీలలో ప్రత్యేక అధికారులు మరియు పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు, పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, జూనియర్ కళాశాలలో ప్రిన్స్‌పాల్ జాతీయజెండాను ఆవిష్కరించనున్నారు.కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిసిసి అధ్యక్షుడు పొదెం వీరయ్య జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు.బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవవేడుకలను నిర్వహించనున్నారు.

## ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి

### - మణుగూరు ఏరియా ఇన్‌చార్జి జీఎం లక్ష్మిపతిగౌడ్

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 1 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని ఏరియా ఇన్‌చార్జి జీఎం టి.లక్ష్మిపతిగౌడ్ అన్నారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. మణుగూరు ఏరియా పీవీకాలనీ భద్రాద్రి స్టేడియంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రముఖ సినీ జానపద గాయకురాలు మౌనికాయాదవ్ బృందంచే జానపద గేయాలు, ధ్వని అనుకరణ సామ్రాట్ బవిరి శివ మిమిక్రీ ప్రదర్శన, స్థానిక కళాకారులచే చక్కని నృత్యప్రదర్శనలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉత్తమ ఉద్యోగులకు సన్మానం నిర్వహించడం జరుగుతుందన్నారు. సింగరేణీయులు, వారి కుటుంబసభ్యులు, కార్మిక సంఘాల నాయకులు, మణుగూరు మండల, పట్టణ పరిసర గ్రామాల ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని ఆవిర్భావ ఉత్సవాలను జయప్రదం చేయాలని ఆయన తెలిపారు.

## సింగరేణి ప్రవేటు సెక్యూరిటీ గార్డుల సమస్యలు పరిష్కరించాలి

### - మణుగూరు ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్‌కు ఐఎఫ్‌టీయూ వినతి

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 1 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో సింగరేణి ప్రైవేటు సెక్యూరిటీగార్డుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో శనివారం ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బీరుద్దీన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. సీనియర్ ఇన్స్‌పెక్టర్ రాజనర్సు, జిమ్మేదార్ రాములు, ఐఎఫ్‌టీయూ ఏరియా అధ్యక్షులు మంగీలాల్, ప్రైవేటు సెక్యూరిటీగార్డులు వీరబాబు, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించాలి

### - మాజీ విద్యార్థి జేఏసీ కన్వీనర్ దుర్గాల సుధాకర్

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 1 :



తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ కారులను, అమరవీరుల కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలని మాజీ విద్యార్థి జేఏసీ కన్వీనర్, సీపీఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గాల సుధాకర్ అన్నారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. 1969 తెలంగాణ ఉద్యమంలో ఆతర్వాత 2009లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం అనేక మంది విద్యార్థులు, యువకులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాటాలు నిర్వహించారన్నారు. ఈ పోరాటంలో ఎంతోమంది అమరులయ్యారని అన్నారు. గత ప్రభుత్వం ఉద్యమకారులను, అమరవీరుల కుటుంబాలను గుర్తించడంలో పూర్తిగా విఫలమైందని, ఇప్పుడున్న కాంగ్రెస్‌ప్రభుత్వం ఉద్యమకారులను, అమరవీరుల కుటుంబాలను గుర్తించి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలుచేయాలని ఆయన కోరారు.

## ఘనంగా హనుమాన్ జయంతి

పినపాక, జూన్ 01, ప్రభాతవార్త



శ్రీ హనుమాన్ జయంతి వేడుకలు మండలంలో పలు దేవాలయాల్లో, అంజనేయ స్వామి ఆలయాల్లో శనివారం భక్తులు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. స్వామి వారికి ఉదయం విశేష అభిషేక పూజలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించి ఇరుముడి ధరించారు. ఆలయ ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో అంజన్నకు ప్రత్యేక పూజలు జరిగాయి. మల్లారం, జానంపేట, దుగినేపల్లి, సీతంపేట, పినపాక గ్రామాల్లో ఆయా దేవాలయాల కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మహా అన్నదానం నిర్వహించారు.

## తెలంగాణ రాజముద్రను మార్చొద్దు

### -మార్కెట్ మాజీ చైర్మన్ బండి సారంగపాణి

పరకాల,జూన్ 1, ప్రభాతవార్త



తెలంగాణ రాజముద్రలో కాకతీయ కళాతోరణం ,చార్మి నార్‌లను తొలగించొద్దని పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి సారంగపాణి డిమాండ్ చేశారు.శనివారం ఆయన మాట్లాడుతూ ఎంతో ఘన చరిత్ర ఉన్న కాకతీయ కళాతోరణాన్ని, చార్మినార్‌లను తొలగించే నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలన్నారు. అమరవీరుల స్థూపం, బతుకమ్మ పెట్టాలనుకుంటే ఉన్న వాటిని తీయకుండా పెట్టొచ్చన్నారు.ప్రభుత్వ నిర్ణయాలు ఎప్పుడూ ప్రజల ఆమోదయోగ్యంగా ఉండాలే తప్ప ప్రజా వ్యతిరేకంగా ఉండకుడదన్నారు.పదేళ్లలో ఎన్నో త్యాగాలు,పోరాటాలతో సాధించుకున్న తెలంగాణలో దశాబ్ది ఉత్సవాలు పండుగ వాతావరణంలో జరగాలన్నారు.చార్మినార్‌ను తొలగించటమంటే ప్రతి హైదరాబాదీని అవమానపర్చినట్టే.ప్రతి ఒక్కరిని అగౌరవపరిచినట్లేనని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నది ప్రజల బతుకులు మార్చామని,మేలు చేయమని,పథకాలు అమలుచేయమని,ఇలాంటి మూర్ఖపు నిర్ణయాలు విరమించుకోవాలని కోరారు.ప్రజలు,తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరించవద్దని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సంస్కృతికి ప్రతీకగా శాతవాహనులు, కాకతీయులు, బహుమనీయులు, కుతుబ్‌షాహీలు, విజయనగర రాజులు, గోల్కొండ నవాబులు పాలించిన కాలంలోని అంశాలను భవిష్యత్తు తరానికి తెలియజేయాలనే ఉద్దేశంతో కేసీఆర్ ప్రభుత్వం ప్రజాభిప్రాయం మేరకు లోగోను రూపొందిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ సంస్కృతికి తూట్లు పొడుస్తూ సంప్రదాయాలను మట్టిపాలు చేస్తుందన్నారు.ఉద్యమకారుల బలిదానాల మీద ఏర్పడిన రాష్ట్ర లోగోను మార్చే విషయాన్ని ప్రభుత్వం పునరాలోచించి,రాజకీయాలకతీతంగా నిర్ణయాలు తీసుకోవాలన్నారు.

## విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలి

భూపాలపల్లి, జూన్01, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో నెలకొన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ప్రాంత కార్య సమితి సభ్యులు వేల్పుల రాజుకుమార్ డిమాండ్ చేశారు. శనివారం సమస్యలతో కూడిన వినతి పత్రంను ఎంఎల్ఏ గండ్ర సత్య నారాయణరావుకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భూపాలపల్లి ప్రభుత్వ డిగ్రీ కాలేజిలో మౌళిక సమస్యలు పరిష్కరించాలని, విద్యార్థుల కోసం హాస్టల్ వసతి, నీటి సౌకర్యం కల్పించాలన్నారు. చిట్యాల మండల కేంద్రంలో ఉన్న ఎస్సీ బాలికల వసతి గృహంలో పోస్ట్ మెట్రిక్ హాస్టల్‌గా అప్‌గ్రేడ్ చేయాలని, అదే విధంగా డిగ్రీ కాలేజిని ఏర్పాటు చేయాలని కోరారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మైనింగ్ కళాశాల ఏర్పాటుకు కృషి చేయాలని కోరగా ఎంఎల్ఏ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. నాయకులు వికాస్, శివాజీ, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.



# ఆగస్టు లోపు రైతుల రుణమాఫీ

## కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల వైఖరి ఎలా ఉంది-ఎమ్మెల్యే రాందాస్ నాయక్



కారేపల్లి, జూన్ 1,, ప్రభాతవార్త :
ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ ఆగస్టు లోపు ప్రభుత్వం అమలు చేస్తుందని వైరా శాసనసభ్యులు మాలోత్ రామదాసు నాయక్ అన్నారు సింగరేణి మండలంలో శనివారం సుడిగాలి పర్యటన చేసి పలు కార్యక్రమంలో పాల్గొననఆనరు సామ్య తండాలో బానోతు రాందాస్ ఇంటి వద్ద తేనీరు సేవించని అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ముగిసిన విద్యుత్తు సరఫరా సమస్య పరిష్కరిస్తామన్నారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ పరిసాలనపై మండల ప్రజల వైఖరి ఎలా ఉంది అని వైరా ఎమ్మెల్యే నాయకులు కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు కావస్తోందని, ఈ కాస్త సమయంలోనే ఎన్నికల హామీలు అమలు చేస్తూ అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేస్తోందని తెలిపారు. రైతులకు రైతుబంధు అందించడం జరిగిందని, ఆగస్టు 15 కానుకగా రైతు రుణమాఫీ జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా తన నియోజకవర్గంలో పోడు భూములలో ఐదు వేల బోర్లు వేయించానని అన్నారు. తాను ఇప్పటివరకు మండల అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నానని, ఇంకా మిగిలి ఉన్న సమస్యలను పరిష్కరించే దిశగా ప్రయత్నిస్తున్నానన్నారు. కారేపల్లి మండలంలోని ఎర్రబోడు గ్రామంచాయతీలో పోడు సమస్యలకు, ఎన్నికల కోడ్ అనంతరం శాశ్వత పరిష్కారం చూపే దిశగా ప్రయత్నిస్తానన్నారు. ఎలక్షన్ కోడ్ అనంతరం మండలంలోని ప్రతి గ్రామపంచాయతీలను సందర్శించి, సమస్యలు తెలుసుకుని, వాటిని పరిష్కరించే దిశగా ప్రయత్నిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బానోతు దేవుల నాయక్ కారేపల్లి శ్రీ వెంకటేశ్వర దేవాలయ (సంత) చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, జిల్లా వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు సురేందర్ మనియార్, శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ ధర్మకర్త, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, సొసైటీ డైరెక్టర్ హీరాలాల్, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కడియాల సుధాకర్, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సెల్ అధ్యక్షులు మేదరి వీర ప్రతాప్ టోనీ, గోపాల్ నాయక్, తాజుద్దీన్, నాయకులు గుగులోత్ భీముడు, గమిడి నరసింహారావు, సట్టు వీరభద్రం, మేదరి రాజా, మహిళా నాయకురాలు గుగులోత్ నాగవేణి, పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గోన్న వైరా ఎమ్మెల్యే



కారేపల్లి, జూన్ 1, ప్రభాతవార్త :
కారేపల్లి మండలం సామ్య తండా లోని శ్రీ ప్రసన్యాంజనేయ స్వామి దేవాలయం వద్ద శనివారం హనుమాన్ జయంతి సందర్భంగా జరిగిన వేడుకలలో వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ పాల్గొన్నారు. బాణోత్ హీరాలాల్ ఆధ్వర్యంలో జరిగిన హనుమాన్ జయంతి వేడుకలలో ఆలయ పూజారి కోటా చారి ఎమ్మెల్యే చే ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం పూజిరి ఎమ్మెల్యేకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆ ఆంజనేయ స్వామి దయవలన మండల ప్రజలందరూ సుఖశాంతులతో, భోగభాగ్యాలతో, అష్టైశ్వర్యాలతో తులతూగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ ధర్మకర్త, సొసైటీ డైరెక్టర్ బానోత్ హీరాలాల్, గుగులోత్ భీముడు, బానోత్ రామచందర్, గుగులోత్ బాబు, గుగులోత్ రాజేష్, వాంకుడోత్ గాంధీ, వాంకుడోత్ రాంబాబు, అజ్మీరా రంజాన్, గుగులోతు బిక్కు, ఆలయ పూజారి భూక్య బాస్యా, కారేపల్లి శ్రీ వెంకటేశ్వర దేవాలయ సంత చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, జిల్లా వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు సురేందర్ మనియార్, ఆలయ ధర్మకర్త కాంగ్రెస్ సీనియర్ నాయకులు హీరాలాల్, కాంగ్రెస్ నాయకులు దేవ్లా నాయక్, కిసాన్ కాంగ్రెషన మండల అధ్యక్షుడు కడియాల సుధాకర్, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సెల్ అధ్యక్షులు మేదరివీర ప్రతాప్ టోనీ, గోపాల్ నాయక్ తాజుద్దీన్, నాయకులు గమిడి నరసింహారావు, సట్టు వీరభద్రం, మేదరి రాజా మహిళా నాయకురాలు గుగులోత్ నాగవేణి, పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# భక్తుల సందడితో హనుమాన్ జయంతి వేడుకలు

కార్పొరేషన్, జూన్ 1, ప్రభాతవార్త:
వైశాఖ బహుళ దశమి రోజున హనుమాన్ జయంతి సందర్భంగా హనుమాన్ దేవాలయంలో ఉదయం 4గంటలకు లక్ష్మగణపతి






హోమం, పురాబాద్ర నక్షత్ర హోమం, సుదర్శన హోమము అర్చకులు నిర్వహించారు. నగర పాలక సంస్థ పరిధిలో శ్రీరాంనగర్ రోడ్ నెం9లో గల అభయాంజనేయస్వామి దేవాలయంలో ఉదయం నుండే భక్తులు పాల్గొని హోమాలు, గోత్రనామాలు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. స్వామి వారి పంచామృతబిషేకంకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఉదయం 4గంటల నుండి మొదలైన హోమాలకు భక్తుల దంపతులు హాజరై ఘనంగా పూజలు నిర్వహించారు. అభయాంజనేయస్వామికి తమలపాకులతో అలంకరణ పూలమాలతో ఘనంగా పూజలు చేపట్టారు. హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలు కమిటి సభ్యులు దగ్గరుండి ప్రతి ఒక్కరికి అందేలాగా చూశారు.




**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## ఉత్పత్తి లక్ష్య సాధనలో ఇల్లందు ముందజ : జీఎం

ఇల్లందు,అర్బన్,జూన్, ప్రబాతవార్త1:



.మే నెలలో ఇల్లందు ఏరియాకు కేటాయించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యసాధనలో ఏరియా ముందజలో ఉన్నట్లు ఏరియా జీఎం జాన్ ఆనంద్ తెలిపారు. ఈ మేరకు శనివారం అయన విడుదల చేసిన ప్రకటనలో ఉత్పత్తి వివరాలను వెల్లడించారు. నిద్దేశిత ఉత్పత్తి లక్ష్యం 3.46లక్షల టన్నులుకాగా 3.22 లక్షలటన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించినుట్లు తెలిపారు. ఈ బొగ్గును రైల్వే,రోడ్డు మార్గంలో రవాణ చేసినట్లు తెలిపారు. సంస్థ రక్షణతో కూడిన ఉత్పత్తికే ప్రాధాన్యతఇస్తుంన్నారు. ఇదిఇలా ఉండగ నేడు జరుపుకోనున్న రాష్ట్ర అవతరణ దినోత్స వానికి సంబందించి కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. సింగరేణి అధ్వర్యంలోనిర్వహించే ఈ వేడుకలకు కార్మికులు,కార్మిక కుటుంబాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంత చేయాలని విజ్ఞప్తి చేశారు.

## కోయ్యగూడెం నుంచి బొగ్గు రవాణ కొనసాగించాలని ఇఫ్టూ వినతి



ఇల్లందు,అర్బన్,జూన్, ప్రబాతవార్త1:
కోయ్యగూడెం నుంచి ఇల్లందు సీఎస్‌పీకి బొగ్గు రవాణ ఏదావిధగా కొనసాగించాలని ఇఫ్టూ అనుబంధ సింగరేణి కార్మిక సంఘం నాయకులు డివైజీఎం మోహన్‌రావును శనివారం కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగ అసంఘం నాయకులు మాట్లాడుతూ,సమస్య ఏద్దైన బొగ్గుఉత్పత్తి రవాణ విషయంలో సింగరేణి యజమాన్యం ఎందుకు మౌనంగా ఉంటుందో చెప్పాలన్నారు. రవాణ విషయంలో వస్తున్న ఆరోపణల విషయంలోయజమాన్యం సమాధనం చెప్పాలన్నారు. టెండక్ దక్కించుకున్న యజమాని ఎందుకు బొగ్గు రవాణ చేయటంలేదో సదరు సంస్థ యజమాని సైతంముందుకు రావాలన్నారు. తక్షణమే ఈ గొడవలకు తెరదింపి దీని పై అదారపడే ప్రయివేట్ కార్మికులకు ఉపాధి కలిపించాలన్నారు. వినతి పత్రాన్ని అందజేసినవారిలో తోడేటి నాగేశ్వరరావు, సాంరగపాణి, వెంకటేశ్వర్లు, సుదాకర్, అంజయ్య పాల్గొన్నారు.

## ఇల్లందు ఉత్తమ ఉద్యోగులువీరే

ఇల్లందు,అర్బన్,జూన్, ప్రబాతవార్త1:





రాష్ట్ర అవతరణలో భాగంగ ఇల్లందు ఏరియా నుంచి ఇద్దరు ఉత్తమ కార్మికులను ఎంపిక చేసినట్లు అదికారులు శనివారం జేకే ఓసీలో డిప్యూటి మేనేజర్‌గాపనిచేస్తున్న ఆరెం వెంకటేశ్వర్లు, కే ఓసీలో ఫిటర్‌గా పనిచేస్తున్న మహ్మద్ సదాత్ హుస్సేన్‌లు ఎంపికైనట్లు తెలిపారు. ఈ విరు నేడు కొత్తగూడెం సింగరేణిఅధ్వర్యంలో నిర్వహించే రాష్ట్ర అవతర వేడుకల్లో పాల్గొనే సింగరేణి సీఎండీ బలరాంనాయక్ చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగ సన్మాన పత్రం పొందుతారన్నారు. ఇదిఇలా ఉండగ ఉత్తమ ఉద్యోగులు జీఎం ఆనంద్‌తో పాటు ఇతర అధికారులు,కార్మిక సంఘ నాయకులు,తోటి కార్మికులు అభినందనలు తెలిపారు.

# పంచాయితీ స్థలాల ఆక్రమణ " కథనానికి స్పందన

## ఆక్రమణ దారులను తొలగించిన కార్యదర్శి " వార్త " ఎఫెక్ట్

*దమ్మపేట రూరల్ ,జూన్ 1 (ప్రభాతవార్త)*

వార్త దినపత్రికలో శుక్రవారం ప్రచురించిన " పంచాయితీ స్థలాల ఆక్రమణ " వార్త కథనానికి పంచాయితీ కార్యదర్శి శనివారం స్పందించారు. లక్షల రూపాయల విలువైన స్థలంలో ప్రైవేట్ వ్యక్తులు పాగాలు వేస్తూ దురాక్రమణకు పాల్పడుతున్నారని, చిరు వ్యాపారులకు అద్దెలకు ఇస్తే పంచాయితీ ఆదాయం పెరిగే అవకాశం ఉంటుందని ప్రభాతవార్త లో ప్రచురించిన విషయం జిల్లా అధికారుల దృష్టికి చేరింది. జిల్లా పంచాయితీ అధికారి ఆదేశానుసారం పంచాయితీ స్థలంలో ఉన్న ప్రైవేట్ వ్యక్తుల సామాగ్రిని తొలగించారు. ఇతరత్రా స్థలాన్ని ఆక్రమించుకున్నవారికి తగిన విధంగా మందలించారు. త్వరలోనే అట్టి స్థలానికి చుట్టూ ఫెన్సింగ్ వేసే ఉద్దేశ్యం ఉన్నట్లు పంచాయితీ సిబ్బంది పేర్కొన్నారు. ప్రభుత్వ స్థలాల ఆక్రమణపై సామాజిక స్పృహతో తమ పాత్రికేయ వృత్తికి న్యాయం చేయడం పట్ల, పంచాయితీ స్థలాన్ని కాపాడటానికి సహకరించడం పట్ల వార్త దిన పత్రిక యాజమాన్యానికి, స్థానికంగా ఉన్న పాత్రికేయునికి కార్యదర్శి ప్రవీణ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.







**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## అందరి చూపు ఆంధ్ర పైనే... జోరుగా బెట్టింగ్‌లు...

*దమ్మపేట,ఏజెన్సీ,జూన్,1,(ప్రభాతవార్త );*

ఆంధ్రా సరిహద్దు ప్రాంతం కావటంతో ఆంధ్రా రాజకీయలపై ఆసక్తితో అక్కడి ప్రభుత్వ ఏర్పాటు,గెలుపు,ఓటములపై మండల పరిధిలోని పలు గ్రామాలలో జోరుగా బెట్టింగ్‌లకు పాల్పడుతున్నట్టు పలువురు చర్చించుకుంటున్నారు.తెలంగాణ,ఆంధ్రాలో ఎన్నికలు ముగిసిన నాటినుండి పలు సంస్థలు,మీడియా సర్వేల ద్వారా ఒక అభిప్రాయనికి వచ్చి ఆంధ్రా అసెంబ్లీ,పార్లమెంట్ అభ్యర్థుల జయపజయాలపై,కోంత మంది ప్రతిపక్ష పార్టీకి 35 అసెంబ్లీ సీట్లు రావని,అధికార,ప్రతిపక్ష పార్టీ అధినేతలకు భారీ మెజారిటీ రాదని, అక్కడ అధికార పార్టీకి 70 సీట్లు రావని,గోదవరి జిల్లాలలో ప్రతి పక్షపార్టీ క్లీన్ స్వీప్ చేస్తుందని,మెజారిటీ ప్రభుత్వ మార్పు, అనుకులతపైన పందెలు జోరుగా సాగుతున్నాయని దీనితో కోట్ల రూపాయలు చేతులు మారుతున్నాయి.అక్కడ జరిగిన స్త్రీ,పురుష ఓటు సరళి కుల,మతాల సర్వే మెజారిటీలపై తర్జన భర్జన పడుతున్నారు.పెరిగిన ఓటింగ్ శాతంతో ఎవ్వరికి వారు తమకే లాభం చేకూరుతుందని ఆశతో పందెం రాయుళ్ళు ఉన్నారు.ఓట్ల లెక్కింపు మరో 3 రోజులే ఉండటంతో ఎవ్వరికి వారే బెట్టింగ్‌లతో బిజీగా ఉన్నట్లు చర్చ సాగుతుంది.ఈ ఉత్కంటకు తెరపడలంటే జూన్ 4 తేది వరకు వేచి ఉండాల్సిందే మరి.

## ఘనంగా హనుమత్ జయంతి వేడుకలు భక్తిప్రపక్తులతో శోభాయాత్ర



*అశ్వారావుపేట రూరల్, జూన్ 1 (ప్రభాతవార్త):*

హనుమాన్ జయంతి వేడుకలను శనివారం అశ్వారావుపేట మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. పలు దేవాలయల్లో స్వామివారికి విశేష పూజలు, అభిషేకాలు జరిపి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నందమూరినగర్ కాలనీలో దేవాలయం వద్ద స్వామివారికి లక్షతమల పాకుల పూజ, సమస్రనామార్చనలు, అభిషేకాలు, అలంకరణలు జరిపారు. అనంతరం స్వామివారి సన్నిధిలో భక్తులకు అన్నదాన కార్యక్రమం జరిపారు. స్థానిక దాసాంజనేయ స్వామి దేవాలయం నుండి హనుమాన్ సేన భక్తబృందం ఆధ్వర్యంలో శోభాయాత్ర కార్యక్రమం వైభవోపేతంగా నిర్వహించారు. భారీగా కాషాయపు జెండాలతో భక్తులు అధిక సంఖ్యలో వాహన ర్యాలీకి తరలి రావడంతో ఊరంతా కాషాయమయంగా మారింది. యువకులు అధిక సంఖ్యలో బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. పట్టణంలో డిజె సౌండ్‌లతో, జైశ్రీరామ్ నినాదాలతో హోరెత్తిపోయింది.

## రేగళ్ళగుంపులో సోలార్ లైట్‌ల ఏర్పాటు



*అశ్వారావుపేట రూరల్, జూన్ 1 (ప్రభాతవార్త):*

సమరిటన్స్ ఫర్‌ది నేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మండల పరిధిలోని రేగళ్ళగుంపు గొత్తికోయల గ్రామంలో సోలార్ విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. గొత్తికోయలకు ఉపయోగ పడే విధంగా ఎస్ ఫౌండేషన్ వారి సహకారంతో గ్రామంలో వీధి దీపాలను శనివారం ఏర్పాటు చేసి ప్రారంభించారు. సంస్థ మారుమూల ప్రాంతాలను ఎంచుకొని వారికి కావల్సిన అవసరాలను గుర్తించి వాటిని ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. గ్రామంలో సోలార్ లైట్‌లు ఏర్పాటు చేయడం పట్ల గొత్తికోయల కుటుంబాల వారు సంస్థకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఫౌండేషన్ సిఎస్ఆర్ టీం, సమరిటన్స్ ఎన్‌జిఒ టీం, అశ్వారావుపేట పవన్ కల్యాణ్ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## మండలంలో పర్యటించిన డిపిఓ



*దమ్మపేట, జూన్ 1 (ప్రభాతవార్త):*

జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి శనివారం మండలంలోని పట్వారిగూడెం, శ్రీరాంపురం గ్రామాలలో పర్యటించారు. ఈ క్రమంలో ఆయా పంచాయతీ ఆదాయ, వ్యయ రికార్డులను తనిఖీ చేశారు. అదే విధంగా డంపింగ్ షెడ్లు, వైకుంఠధామము, నర్సరీ, పల్లె ప్రకృతి వనాలు, తెలంగాణా క్రీడా ప్రాంగణాలను తనిఖీ చేశారు. నర్సరీలు, పల్లె ప్రకృతి వనాలు సక్రమంగా నడుస్తున్నాయా లేదా అని పరిశీలించారు. నర్సరీల్లోని మొక్కల వేర్లు భూమిలోకి పోతున్నాయని వేర్లు లోపలికి పోకుండా సరిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రవీంద్రరెడ్డి, ఎంపిఓ రామారావు, పంచాయతీల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో వ్యక్తి మృతి

*దమ్మపేట, జూన్ 1 (ప్రభాతవార్త):*



ఎండవేడిమిని తట్టుకోలేక వడదెబ్బకు గురై ఒకరు మరణించిన సంఘటన శనివారం మండలంలో చోటు చేసుకుంది. మండల పరిధిలోని కొమ్ముగూడెం గ్రామానికి చెందిన సోయం రాముడు(62) ఎండవేడిమిని తట్టుకోలేక అపస్మారక స్థితిలోకి చేరాడు. కుటుంబీకులు వైద్యులకు చూపించగా అప్పటికే మరణించడంతో వడదెబ్బకు గురై మరణించినట్లు గుర్తించారు.

## రోడ్డు ప్రమాదంలో అనంతారం వ్యక్తి మృతి

*అశ్వారావుపేట రూరల్, జూన్ 1 (ప్రభాతవార్త):*



ఎపిలోని ఏలూరుజిల్లా రమణక్కపేట గ్రామంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన వ్యక్తి మరణించారు. అనంతారం గ్రామానికి చెందిన పలువురు ఆటోలో ద్వారకా తిరుమల దర్శనానికి వెళ్ళి తిరిగి వస్తుండగా రమణక్కపేట సమీపంలో ఆగిఉన్న లారీని అదుపుతప్పి ఢీ కొనడం జరిగింది. ఈ ప్రమాదంలో దాసరి రాంబాబు అనే వ్యక్తి మరణించగా మిగిలన వారికి గాయాలు అయ్యాయి. హుటాహుటీన క్షతగాత్రులను అశ్వారావుపేట ప్రభుత్వ వైద్యశాలకు తీసుకువచ్చి చికిత్స అందిస్తున్నారు.

## దమ్మపేటలో హనుమాన్ శోభాయాత్ర



*దమ్మపేట, జూన్ 1 (ప్రభాతవార్త):*

హనుమాన్ జయంతి సందర్భంగా మండల కేంద్రం దమ్మపేటలో శనివారం హనుమాన్ శోభాయాత్ర కార్యక్రమం వైభవంగా జరిగింది. స్థానిక జీసీసీ ఆవరణలో గల శ్రీ విజయగణపతి, మర్రిభక్తాంజనేయ స్వామి దేవాలయంలో విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం స్వామివారి శోభాయాత్రను ప్రారంభించగా పట్టణ వీధుల్లో



తిరిగి చివరకు దేవాలయం వరకూ ఈ యాత్ర నిర్వహించారు. జై శ్రీరామ్, జై హనుమాన్ నినాదాలతో దమ్మపేట హోరెత్తింది. ద్విచక్రవాహన ర్యాలీ నిర్వహించగా పలువురు యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రధాన వీధులలో శోభాయాత్రజరిపారు. భక్తులు సామివారిని దర్శించుకొని పూజలు చేశారు. ఈ కార్యక్రమాలలో జీసీసీ మేనేజర్ సుగ్గల నర్సింహారావు, యార్లగడ్డ పోలారావు, మాడా హరికృష్ణ, భోగం సత్యం, పురోహితులు చామర్తి సాయిప్రసాద్ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

# పివైఎల్ జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు, కౌన్సిల్‌ను జయప్రదం చేయండి




కామేపల్లి, జూన్ 1 ప్రభాతవార్త: యువత ఎదుర్కొంటున్న నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్నది ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ అని జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు, జనరల్ కౌన్సిల్‌ను కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో ఈ నెల 6న నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జాటోత్ ప్రేమ్ సింగ్, ఎన్‌వి రాకేష్ లు శనివారం తెలిపారు. కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో జరిగిన సంఘ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని ప్రసంగిస్తూ పదేళ్ల పాటు తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన కెసిఆర్ తెలంగాణ ప్రజలకు, యువకులకు, విద్యార్థులకు మౌలిక సమస్యలు పరిష్కారం చూపడంలో విఫలం చెందిందని అందువలనే గడిచిన ఎన్నికలలో కెసిఆర్ కు తెలంగాణ ప్రజలు, యువకులు బుద్ధి చెప్పారని అన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలతో కాలం గడపకుండా ఇచ్చిన హామీలను అమలుకు పూనుకోవాని అన్నారు. గత 10 సంవత్సరాల నుండి నిరుద్యోగులు ఉద్యోగాలు రాక నిరుద్యోగ భృతి లేక దిక్కుతోచని పరిస్థితిలలో కాయ కష్టం చేస్తూ జీవిస్తున్నారని, పని చేద్దామన్న పని దొరకక నానా అవస్థలు పడుతున్నారని, ఎంతోమంది యువతి యువకులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో దేశంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా పెరిగిపోయి యువత బతకలేని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికైనా స్పందించినిరుద్యోగులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుని, వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను ప్రభుత్వ ఉద్యోగ పోస్టులను భర్తీ చేసి నిరుద్యోగ యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని నిరుద్యోగ భృతి 6000 ఇవ్వాలని ఉద్యోగ క్యాలెండర్ ను విడుదల చేయాలని వారు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో యువకుల మహిళా విద్యార్థుల వైద్య సమస్యపై పోరాడుతున్న ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ ఖమ్మం జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు, జనరల్ కౌన్సిల్‌ను జూన్ 6న ముచ్చర్ల గ్రామంలో నిర్వహిస్తున్నామని ఈ క్లాసులకు జిల్లా నలుమూలల నుంచి 100 మంది ప్రతినిధులు హాజరవుతారని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు మంద సురేష్, భరత్, డివిజన్ నాయకులు ధరణి, కృష్ణ, రవీందర్, కనకరాజు, శివలాల్ పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## ఇండియా కూటమి అధికారంలోకి రావడం ఖాయం: పోతినేని



వైరా, జూన్01,ప్రభాతవార్త: దేశంలో ఇండియా కూటమి అధికారంలోకి రావడం ఖాయమని, దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకే ఇండియా కూటమికి మద్దతు ఇచ్చామని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు అన్నారు. శుక్రవారం రాత్రి సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ సమావేశం స్థానిక బోడేపూడి భవనంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు చింతనిప్పు చలపతిరావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వలన ఇండియా కూటమి అధికారంలోకి వస్తుందని అన్నారు. ఇండియన్ కూటమిని అధికారంలోకి తీసుకురావాలని సిపిఎం పార్టీకి దేశ ప్రజానీకానికి పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో సిపిఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు, వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు మచ్చా మణి, బొంతు సమత, మల్లెంపాటి రామారావు, మండల కమిటీ సభ్యులు హరి వెంకటేశ్వరరావు, అనుమోలు రామారావు, గుమ్మా నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాదరణ చూసి ఓర్వలేకనే పొంగులేటి పై విషప్రచారం

### - కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాగండ్ల జగన్



కారేపలి, జూన్ 1, ప్రభాతవార్త : మంత్రి పోంగులేటికి నానాఇకి పెరుగుతున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు ఆయనపై విషప్రచారాన్ని చేస్తున్నాయని కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాగండ్ల జగన్ అన్నారు. కారేపల్లి మండల కేంద్రంలో శనివారం ఆయన మాట్లాడుతూ పొంగులేటి ప్రజాదరణను చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు పసలేని ఆరోపణలు చేస్లున్నాయని విమర్శించారు. మంత్రి పొంగులేటి కులాలకు, మతాలకు, అతీతంగా ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేసే ప్రజా సేవకుడని పేర్కొన్నారు. దమ్ము, ధైర్యం ఉంటే ప్రజాక్షేత్రంలోకి వచ్చి మాట్లాడాలన్నారు.

## మండల వ్యాప్తంగా హనుమాన్ జయంతి వేడుకలు



కారేపల్లి, జూన్ 1, ప్రభాతవార్త : సింగరేణి మండల వ్యాప్తంగా ఆలయాల్లో శనివారం హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగ నిర్వహించారు మండల కేంద్రమైన కారేపల్లి పెద్దమ్మ గుడి దేవాలయం సీతారాంపురం ఆంజనేయ స్వామి దేవాలయం మాదారం శ్రీ రామాంజనేయ దేవాలయంలలో ప్రత్యేక పూజలు ఆలయ పూజారులు నిర్వహించారు తెల్లవారుజాము నుంచే భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి వీరాంజనేయస్వామిని దర్శించుకున్నారు. స్వామికి ఫలాలు, పుష్పాలు సమర్పించి వాయుపుత్రుడిని సర్వాంగ సుందరంగా తీర్యిదిద్దారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. సీతారాంపురం గ్రామంలో ఆంజనేయ స్వామి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయ పూజారి సాయికుమార్ ఆధ్వర్యంలో స్వామి వారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. భక్తుల గోత్రనామాలతో పూజ నిర్వహించారు. విచ్చేసిన భుక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.

## ప్రతిభకు నిదర్శనం రవీందర్

### పరేడ్ రెండవ కమాండర్ గా మండలవాసి

### అనతి కాలంలోనే ఉన్న తస్థాయి

### ఆనందం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

కారేపల్లి, జూన్ 1,, ప్రభాతవార్త : తమకు వచ్చిన అవకాశాలను కొందరు మాత్రమే సద్వినియేగం చేసుకొని తమలో దాగివున్న ప్రతిభను గుర్తింపు వచ్చేలా అహర్నిశలు చేసిన కృషికి ఫలితమే సింగరేణి మండల వాసి రవీందర్ అనతి కాలంలోనే ఉన్నత స్థాయికి చేరి అందరి మన్ననలు పొందుతున్నారు సిఐ భూక్య రవీందర్ మండల పరిధిలోని మారుమూల గ్రామంలో పుట్టి జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంలో ప్రతిష్ణాత్మకంగా రాష్ట్ర ముఖ్మమంత్రి





పాల్గొని పరేడ్ వందన సమర్పణ కార్యక్రమంలో పరేడ్ రెండవ కమాండర్ గా పాల్గొనబోతున్నారు. భూక్య రవీందర్ సింగరేణి మండలం మాణిక్యారం గ్రామంలోని రూప్లా తండాకు చెందిన భూక్య శంకర్ వాలి దంపతులకు జన్మించారు. ముగ్గురు సంతానంలో పెద్దవాడైన భూఖ్యా రవీందర్ చిన్ననాటి నుంచి విద్యలో చురుకుగా ఉండేవాడు 1984 లో జన్మించిన రవీందర్ తన విద్యాభ్యాసాన్ని మూడో తరగతి నుంచి ఇంటర్ వరకు ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాల కిన్నెరసాని లో పూర్తి చేశారు. 2001 లో పదవ తరగతి, 2003లో ఇంటర్ పూర్తి చేశారు. ఆ తర్వాత 2004లో రిరజర్వుడ్ కానిస్టేబుల్ గా ఉద్యోగాన్ని సాధించారు. ఒకవైపు కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూనే 2008లో ఎస్సై పరీక్షలలో ఉత్తీర్ణత సాధించి ఎస్సైగా కొలు సాధించారు. అక్కడి నుంచి వివిధ హోదాలలో పనిచేస్తూ 2017 లో సిఐగా పదవి ఉన్నతి సాధించారు. ఏడు సంవత్సరాలుగా సిఐగా అనేక స్థాయిలలో విధులు నిర్వహించుకుంటూ ఉన్నత స్థాయి అధికారుల మన్ననలు పొందుతూ ప్రజల సమస్య పరిష్కారమే పరమావధిగా పనిచేశారు. జూన్ రెండవ తేదీన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పరేడ్ గ్రౌండ్లో రాష్ట్ర ముఖ్యమంత్రి, ఇతర మంత్రులకు వందన సమర్పణ కార్యక్రమంలో రెండవ ఇన్చార్జి కమాండర్ గా రవీందర్ నాయక్ బాధ్యతలు చేపట్టనున్నారు. మారుమూల గ్రామం నుంచి ఉన్నత స్థాయికి రవీందర్ ఎదగడం పట్ల మండల వ్యాప్తంగా పలువులరు అభినందనలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## మహిళలకు ఉపాధి కల్పన దిశగా పర్పుల్ డిఎన్‌ఏ సొసైటీ




వైరా, జూన్01,ప్రభాతవార్త: మహిళలకు వివిధ రకాలుగా ప్రోత్సాహాన్ని ఇవ్వాలనే ఉద్దేశ్యంతో వారు ఆర్థికంగా ఎదుగుదలకు సహకరించాలనే ఆలోచనతో పర్పుల్ డిఎన్‌ఏ సొసైటీ స్థాపించడం జరిగిందని లయన్స్‌క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు, సొసైటీ ఉపాధ్యక్షులు చౌడవరపు బద్రీనాథ్ అన్నారు. స్థానిక సాయిరాం మెడికల్స్ నందు పర్పుల్ డిఎన్‌ఏ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు చిత్తలూరు శ్రీనివాసరావు ఆర్థిక సహాయంతో మహిళలకు రెండు కుట్టుమిషన్‌లు స్నానాల లక్ష్మీపురంకు చెందిన మేరీకి తాటిపూడికి చెందిన కరుణకు అందజేస్తున్న సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు, సొసైటీ ఉపాధ్యక్షులు చౌడవరపు బద్రీనాథ్, క్లబ్ కార్యదర్శి అబ్బూరి రమేష్, కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, బాధ్యులు వనమా చిన్ని తదితరులు పాల్గొన్నారు.

# కౌలు రైతులకు బ్యాంక్ ఋణాలు మంజూరు చేయాలి

## - తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు

*తల్లాడ, జూన్ 01, ప్రభాతవార్త*

కౌలు రైతులకు బ్యాంక్ ఋణాలు మంజూరు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. మండల పరిధిలోని కేశవాపురం గ్రామంలో జరిగిన రైతు సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎలాంటి షరతులు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతులకు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ పట్టాదారు కలిగిన రైతులతో ఎలాంటి సంబంధం లేకుండా కౌలు రైతులకు భరోసా ఇస్తామని చెప్పి నేడు భూమి యాజమాన్యం నుంచి బాండ్ లీగల్



అఫిడవిట్ ఉంటేనే కౌలు రైతులతకు భరోసా ఇస్తామని మాట మార్చడం మోసపూరిత చర్య అన్నారు. కౌలు రైతుల సమస్యలపై తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో జూన్ 19న తల్లాడ మండల కేంద్రంలో కౌలు రైతుల రాష్ట్ర సదస్సు జరుగుతుందని వందలా మంది కౌలు రైతులు హాజరు కావాలని ఆయన కోరారు. కౌలు రైతులకు పంట విక్రయంలో కౌలు గుర్తింపు కార్డులు అర్హతా పత్రాలుగా పరిగణనలోకి తీసుకోవాలన్నారు. సదస్సుకు తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్, కార్యదర్శి తీగల సాగర్, కౌలు రైతుల రాష్ట్ర కన్వీనర్ వి. వెంకటేశ్వరరావు, రాష్ట్ర సహాయ కార్యదర్శి బొంతు రాంబాబు, మాదినేని రమేష్, తాతా భాస్కర్‌రావు, శీలం ఫకీరమ్మ తదితరులు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటి సభ్యులు శీలం సత్యనారాయణరెడ్డి, ఐనాల రామలింగేశ్వరరావు, మన్నేపల్లి రామారావు, నారికొండ అమరేంద్ర, ఆదినారాయణ, రవి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## సైనిక్ స్కూల్‌కు ఎంపికైన కల్లూరు విద్యార్థులు







*కల్లూరు, జూన్ 01, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ వెల్ఫేర్ సొసైటి ఆధ్వర్యంలో సైనిక్ స్కూల్ ప్రవేశాల కొరకు 7ఏప్రిల్ 2024 నిర్వహించిన ప్రవేశ పరీక్షలో కల్లూరుకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్లు గాయత్రి స్కూల్ కోచింగ్ సెంటర్ వారు తెలిపారు. శనివారం విడుదలైన పరీక్షా ఫలితాలో ప్రవేశం పొందినట్లు తల్లిదండ్రులు తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 13 మంది ప్రవేశం పొందగా వీరిలో భూక్య విగ్నేష్, కంచర్ల ఫిలిం, శ్రీహర్షలు ప్రవేశం పొందారు. పేద విద్యార్థులైన వీరు వరంగల్, అశోక్‌నగర్‌లో ఆరో తరగతలో ప్రవేశం పొందటం పట్ల గాయత్రి కోచింగ్ సెంటర్ యాజమాన్యం ఈశ్వరరావు, తల్లిదండ్రులు, ఎంపిపి రఘు, జట్పిటిసి అజయ్‌కుమార్, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

## నిరుపేద మహిళలకు కుట్టు మిషన్లు వితరణ

*తల్లాడ, జూన్ 01, ప్రభాతవార్త*

తల్లాడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు వేమిరెడ్డి వెంకట నారాయణరెడ్డి ఆధ్వర్యంలో శనివారం డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ దారా శ్రీనివాసరావు జన్మదినం సందర్భంగా మండల పరిధిలోని పాత పినపాక గ్రామంలోని ఇద్దరు నిరుపేద మహిళలైన బింగా దుర్గ, మంగమ్మలకు రెండు కుట్టుమిషన్లను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఎలెక్ట్ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ బెల్లంకొండ ఆంజనేయులు, వేమిరెడ్డి సీతారామిరెడ్డి, చేపల నరసింహారావు, పాత పినపాక గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## సింగరేణి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



*సత్తుపల్లి, జూన్ 01, ప్రభాతవార్త:*

సింగరేణి ప్రభావిత గ్రామాల్లో ప్రజల సకల సౌకార్యల కల్పనలో భాగంగా సత్తుపల్లి మండలం, కిష్టారం అంబేద్కర్ నగర్‌లో శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలెం రాజు ఆదేశాల మేరకు కిష్టారం ప్రాజెక్టు అధికారి ఎంవి. నర్సింహారావు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ వైద్య శిబిరానికి సింగరేణి వైద్యాధికారి డా. శిరీష వైద్య శిబిరానికి వచ్చినటువంటి ప్రజలకు పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించి వారికి కావాల్సిన మందులను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ వైద్య శిబిరానికి 52 హాజరై వివిధ రకాల పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవి, ఎంపిటిసి సునీత రాజు, మాజీ సర్పంచ్ రేణుకా ఈశ్వర్, సంక్షేమాధికి సంధీప్ పాల్గొన్నారు.

## వసతి గృహాల్లో చేరుటకు దరఖాస్తుల ఆహ్వానం

*సత్తుపల్లి, జూన్ 01, ప్రభాతవార్త:*

వేంసూరు సాంఘీక సంక్షేమ వసతి గృహాల్లో చేరుటకు విద్యార్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు వసతి గృహ సంక్షేమాధికారి చింతకాయల కృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వసతి గృహంలో 50 ఖాళీలు ఉన్నాయని, ఈ ఖాళీలు భర్తీ చేయడానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులు 3వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఈ వసతి గృహంలో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవచ్చని ఆయన కోరారు.

## ప్రవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

*అన్నపురెడ్డిపల్లి, జూన్ 01, ప్రభాతవార్త*

ప్రవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచిత విద్యతో పాటు అనేక వసతులను ప్రభుత్వం కల్పిస్తుందని ఎంపిడిఓ మహాలక్ష్మి అన్నారు. శనివారం ఎర్రగుంట జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో బడిబాటను ప్రారంభించే దుకు నోడల్ అధికారి ఆనంద్ కుమార్‌తో కలిసి ప్రత్యేక సమావేశంనిర్వహించారు. 3 నుండి 19 వరకు మండలంలోని అన్నిగ్రామాలలో బడిబాట నిర్వహించాలని, 5 సంవత్స రాలు నిండిన పిల్లలను గుర్తించి సమీప ప్రభుత్వపాఠశాలల్లో చేర్పించాలని, ఉచితంగా అందించే పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, డిజిటల్ విద్య, ఏకరూప దుస్తులు, మౌళిక వసతులపై అవగాహన కల్పించాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, మహిళా సమాఖ్యల సహకారం తీసుకుని ప్రభుత్వ పాఠశాలల్లో జాయిన్ అయ్యేలా చూడాలని ప్రధానోపాధ్యాయులు, లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులకు సూచించారు.

## అనారోగ్యంతో రజక వృత్తిదారుల సంఘం గ్రామ అధ్యక్షుడు రేగళ్ళ కృష్ణ మృతి



*పెనుబల్లి, జూన్ 01, ప్రభాతవార్త*

తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం గ్రామ అధ్యక్షుడు రేగళ్ళ కృష్ణ అనారోగ్యంతో మృతిచెందారు. ఈ సందర్భంగా శనివారం కృష్ణ పార్ధీవదేహాన్ని ఆ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు సత్తెనపల్లి శ్రీను, జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నారపు వెంకటేశ్వర్లు, జిల్లా సహాయ కార్యదర్శి పంతంగి వెంకటేశ్వరరావు తదితరులు సందర్శించి, ఘనంగా నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో మండల నాయకులు రేగుముడి అప్పారావు, దేవరకొండ వెంకట్రావు, రేగుమూడి బాలకృష్ణ, కణతాల వెంకట రమణ, నరేంద్ర తదితరులున్నారు.

## రోడ్డు ప్రమాదంలో డ్రైవర్ మృతి

*తల్లాడ, జూన్ 01, ప్రభాతవార్త*



ఐచర్ వ్యాన్ రోడ్డు ప్రక్కన చెట్టును ఢీకొనడంతో డ్రైవర్‌కు తీవ్ర గాయాలు కాగా, చికిత్స కోసం ఖమ్మం తరలిస్తుండగా మార్గ మధ్యంలో మృతిచెందారు. జనగాం జిల్లా స్టేషన్ ఘన్‌పూర్‌కు చెందిన వక్కల శ్రీనివాస్ (38) ఐచర్ వ్యాన్‌కు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. శనివారం మధ్యాహ్నం సమయంలో కల్లూరు నుంచి తల్లాడ వైపు వస్తుండగా డ్రైవర్ చెట్టుకు ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయి క్యాబిన్‌లో ఇరుక్కోవడంతో విషయం తెలుసుకున్న వెంటనే ఎస్సై బి. కొండలరావు గ్రామస్థులతో కలిసి తీవ్రగాయాలతో ఉన్న శ్రీనివాస్‌ను బయటకు లాగి చికిత్స నిమిత్తం ఖమ్మం తరలిస్తుండగా మృతిచెందాడు. కొన ఊపిరితో ఉన్న డ్రైవర్ చెట్టుకు ఢీకొట్టడంతోనే స్పృహ కోల్పోయాడు. గ్రామస్థులు, ఎస్సై చేసిన కృషి ఫలించకుండా పోయింది. ఈ మేరకు ఎస్సై కొండలరావు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



*కల్లూరు, జూన్ 01, ప్రభాతవార్త*

కల్లూరు మండల పరిధిలోని హనుమాన్ జయంతి సందర్భంగా హనుమాన్ ఆలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణములలో అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. పురవీధులలో ద్విచక్ర వాహనాలపై ప్రత్యేక ర్యాలీలు



నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాలలో భక్తులు ఆలయాలలో తెల్లవారుజామునుంచే బారులు తీరారు. మండల పరిధిలోని పుల్లయ్య బంజర్, కల్లూరు, చెన్నూరు, పెద్దకోరుకొండి, చిన్న కోరుకొండి, తాళ్లూరు వెంకటాపురం, కొత్త నారాయణపురం, పేరువంచ, బత్తులపల్లితో పాటు పలు గ్రామాల్లో ప్రత్యేక పూజల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు పసుమర్తి చందర్‌రావు, లక్కినేని రఘు, ఆలయ కమిటి సభ్యులు, ఆలయ పరిపాలకులు ఎస్‌విడి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీహనుమత్ జయంతి వేడుకలు





నేలకొండపల్లి, జూన్ 1 (ప్రభాతవార్త):
శ్రీహనుమత్ జయంతి వేడుకలు నేలకొండపల్లి నందు శనివారం అత్యంత ఘనంగా జరిగాయి. జై హనుమాన్, జైజై హనుమాన్, జై శ్రీరామ్





జైజై శ్రీరామ్ అంటూ భక్తులు అత్యంత భక్తి పారవశ్యంతో చేసిన నినాదాలు దేవాలయాల ప్రాంగణాలలో ప్రతిధ్వనించాయి. స్థానిక శ్రీకోనేరు ఆంజనేయ స్వామి దేవాలయం నందు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రేగూరి హనుమంతరావు ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం శ్రీఆంజనేయస్వామికి సుప్రభాతసేవ, అభిషేకములు, అర్చన, మంత్రపుష్పం సమర్పించారు. శ్రీస్వామి వారికి ప్రీతికరమైన తమలపాకులు, మల్లెపూలతో అలంకరించారు. హనుమాన్ చాలీసాను భక్తులు పారాయణం చేసారు. శ్రీస్వామి వారి పూజా కార్యక్రమాలను కోనేరు ఆంజనేయస్వామి అర్చకులు తూపురాణి మధుసూదనాచార్యులు, సహాయ అర్చకులు కోవెల ఉదయ్‌కుమారాచార్యులు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందచేసారు. అలాగే, శ్రీస్వామి వారి జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని గ్రామానికి చెందిన ఆర్యవైశ్య దంపతులు వల్లా విశ్వనాథం, పుష్పావతి లను ఆర్యవైశ్య సంఘం సభ్యులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొరట్లగూడెం, నేలకొండపల్లి ఎంపిటిసి మెంబర్‌లు రేగూరి వాసవి, దోసపాటి కల్పన, స్థానిక పట్టణ ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి కొత్త వేణుబాబు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దోసపాటి చంద్రశేఖర్, కార్యదర్శి యర్ర నాగేశ్వరరావు, కోశాధికారి మాటూరి సుబ్రమణ్యం, ఆర్యవైశ్య సంఘం నాయకులు అయ్యప్ప శ్రీను, అప్పన ధనుంజయరావు, ఎర్ర రామ్మూర్తి, గరిణే వెంకటేశ్వర్లు, తెల్లాకుల నాగేశ్వరరావు, భువనగిరి రామశేషయ్య, కొత్త కరుణ, దోసపాటి ఉషారాణి, అత్తులూరి నాగలక్ష్మీ, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే, స్థానిక భక్తరామదాసు ధ్యాన మందిరం నందు శ్రీహనుమత్ జయంతి వేడుకలు ధ్యాన మందిరం అర్చకులు సౌమిత్రి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాను అందచేసారు. అంతేకాక, భైరాగిగుట్ట వద్ద గల శ్రీఆంజనేయస్వామి దేవాలయం నందు శ్రీస్వామి వారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దాతలు వేల్పుల గోపీనాథ్, కృష్ణకుమారి, జీవిఆర్‌కే ప్రసాదు,పద్మ, శైలజ, వేల్పుల పవన్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. అర్చకులు ముడుంబై రామానుజాచార్యులు పూజలు చేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మాజీ సర్పంచ్ వంగవీటి నాగేశ్వరరావు, వంగవీటి పవన్‌కుమార్, సామల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే, స్థానిక రామాలయం నందు శ్రీస్వామి వారి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రీస్వామి వారి జయంతి ఉత్సవాల వేడుకలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అంతేకాక, ఆరెగూడెం, పైనంపల్లి, బోదులబండ, చెన్నారం తదితర గ్రామాలలో శ్రీహనుమాన్ జయంతి వేడుకలు భక్తులు ఘనంగా నిర్వహించారు.

# తెలంగాణ అమరవీరుల త్యాగం అజరామరమైంది

### -తెలంగాణ ఉద్యకారులకు ఘనంగా సన్మానం



నేలకొండపల్లి, జూన్ 1 (ప్రభాతవార్త):
తెలంగాణ రాష్ట్రం సాధన కోసం పోరాడిన అమరవీరుల త్యాగం అజరామరమైందని నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య వెల్లడించారు. బిఆర్ఎస్ పార్టీ



హయాంలోనే రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని ఆయన చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని శనివారం నేలకొండపల్లి లోని మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు తెలంగాణ అమరవీరులకు ఆయన ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే, తెలంగాణ ఉద్యమంలో రాష్ట్రం సాధన కోసం పోరాడిన ఉద్యమకారులకు ఆయన శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి, ప్రశంసా పత్రాలను అందచేసారు. ఈ సందర్భంగా ఉన్నం బ్రహ్మయ్య మాట్లాడుతూ ఆనాటి ఉద్యమకారుల ఉద్యమ స్మృతులను గుర్తు చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం అహర్నిశలు అలుపెరుగక పోరాడిన మహోన్నత వ్యక్తి కేసిఆర్ అని ఆయన చెప్పారు. తెలంగాణ బాపూ కేసిఆర్ అని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, డిసిఎంఎస్ డైరక్టర్, పైనంపల్లి పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, నేలకొండపల్లి పిఏసిఎస్ చైర్మన్ కోటి సైదారెడ్డి, ఎంపిటిసి మెంబర్ శీలం వెంకటలక్ష్మీ, బిఆర్ఎస్ నాయకులు, ఉద్యమకారులు మరికంటి రేణుబాబు, సాయని సత్యనారాయణ, వాసం లక్ష్మయ్య, తన్నీరు హర్షవర్ధన్, నంబూరి సత్యనారాయణ, మదనపు ప్రవీణ్, కాసాని పుల్లయ్య, తెల్లగొర్ల చిన్నలింగస్వామి, కొండ నరేష్, మల్లెబోయిన సైదులు, వెన్నేపల్లి మాధవకృష్ణ, బిఆర్ఎస్ కార్మిక విభాగం నాయకులు కాటూరి ప్రసాదు, వివిధ గ్రామాల బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## ఐఎఫ్‌టియు మహాసభల పోస్టర్‌ల ఆవిష్కరణ



నేలకొండపల్లి, జూన్ 1 (ప్రభాతవార్త):
ఈ నెల 8వ తేదీన జరుగు ఐఎఫ్‌టియు పాలేరు ఏరియా రెండవ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఐఎఫ్‌టియు పాలేరు ఏరియా ప్రధాన కార్యదర్శి పగిడికత్తుల రామదాసు ఆధ్వర్యంలో శనివారం నేలకొండపల్లి నందు మహాసభల పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు పెద్దపాక వెంకన్న, నవిలే శ్రీనివాసులు, సాలయ్య, జనార్దన్, దాసరి వంశి, సైదులు, వెంకట్, సట్టు శ్రీను, నాగరాజు,మంగయ్య,నజీర్ పాల్గొన్నారు.

## ఆర్మేపురంలో హనుమాన్ జయంతి వేడుకలు



కామేపల్లి, జూన్ 1 (ప్రభాతవార్త):
కామేపల్లి మండలం రామకృష్ణాపురం గ్రామంలో సువర్చల సహిత అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో సాంప్రదాయబద్ధంగా నిర్వహించిన్నట్లు హనుమాన్ భక్త మండలి కన్వీనర్ బైరోజు శ్రీనివాస వారి శనివారం తెలిపారు.పంచామృత అభిషేక కార్యక్రమంతో వేడుకలను ప్రారంభించిన్నట్లు తెలిపారు.అనంతరం అష్టోత్తర శతనామావళి పూజ,



ఆకు పూజలు, శాస్త్రోతంగా వేద పండితులు మద్దిపట్ల నరసింహ పణి, తుంగతుర్తి రామకృష్ణ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన్నట్లు తెలిపారు.మండల హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమం కేశగాని వెంకటేశ్వర్లు సుందరదాస్, నిర్మలానంద నెహ్రూ సహకారంతో భక్తిశ్రద్ధలతో అత్యంత వినసొంపుగా సంకీర్తన పారాయణ జరిగిందని వారు తెలిపారు.హనుమాన్ చాలీసా పారాయణం ద్వారా గ్రహ నక్షత్ర దోషములు వలన కలిగే కీడులు తొలుగుతాయని సిరిసంపదలు లభిస్తాయని వ్యాపార, ఉద్యోగ వ్యవసాయములు ఎంతగానో అభివృద్ధి చెందుతాయని పిల్లల విద్య, ఉద్యోగ, విషయాలు హనుమాన్ కృప వల్ల సిద్ధిస్తాయని తెలిపారు.ఘనంగా నిర్వహించిన ఈ వేడుకలలో అమిరినేని వెంకటేశ్వర్లు, ఏపూరి దామోదర్, పేరసాని సందీప్, పోలోజు పూర్ణాచారి, పోరండ్ల నరసింహారావు, ఏపూరి రామారావు, మాజీ సర్పంచ్ జరపల రామారావు,

# రాష్ట్ర అవతరణ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి

### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్న కలెక్టర్



**ఖమ్మం,జూన్ 1, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు నూతన కలెక్టరేట్ వేదికగా మారింది. .జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ నేటి ఉదయం 9గంటలకు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు.పోలీస్ గౌరవ వందన అనంతరం కలెక్టర్ ప్రసంగించనున్నారు. నూతన కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడికలకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ వేడుకలు నీరాడంబరంగా సాగనున్నాయి.జాతీయ పతాక ఆవిష్కరణ అనంతరం కలెక్టర్ ప్రసంగంతో వేడుకలు ముగియనున్నాయి.సాంస్కృతిక కార్యక్రమాలు, శకటల ప్రదర్శన, తదితర కార్యక్రమాలకు ఈ సారి అవకాశం లేదు.



# టియుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర మహాసభల వెబ్‌సైట్‌ని ప్రారంభించిన మంత్రి పొంగులేటి



**ఖమ్మం, ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:** టియుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర మూడవ మహాసభల సందర్భంగా రూపొందించిన వెబ్‌సైట్‌ను రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ గృహ నిర్మాణ రెవిన్యూశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఈనెల 18,19,20వ తేదిల్లో టియుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర మూడవ మహాసభలు ఖమ్మంలో అట్టహాసంగా జరగనున్నాయి. ఈ సందర్భంగా ఒక ప్రత్యేక వెబ్‌సైట్‌ను రూపొందించగా ఆ వెబ్‌సైట్‌ను శనివారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తన క్యాంపు కార్యాలయంలో ప్రారంభించారు. మహాసభల సందర్భంగా వివిధ మాధ్యమాల్లో సభల విజయవంతానికి సంబంధించి ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నారు. జర్నలిస్టు మహాసభలను పురస్కరించుకొని ఖమ్మం జిల్లాలోని వివిధ నియోజకవర్గ స్థాయిలో పలు కార్యక్రమాలు నిర్వహించనున్నారు. కొత్తగూడెంలో పెద్ద ఎత్తున ఒక సెమినార్ నిర్వహించడంతో పాటు జిల్లా వ్యాప్తంగా వివిధ అంశాలపై సెమినార్లు నిర్వహించనున్నారు. ఆయా కార్యక్రమా లన్నింటిని ఎప్పటికప్పుడు వెబ్‌సైట్లో అప్డేట్ చేస్తారు. ఈ వెబ్‌సైట్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో డియుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర ఉపాధ్యక్షులు కట్టెకోల రామనారాయణ, టియుడబ్ల్యూజే ఐజేయు ఖమ్మంజిల్లా అధ్యక్ష కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరరావు, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర నాయకులు, నర్వనేని వెంకటరావు, ఖదీర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మాటేటి వేణుగోపాల్, సామినేని మురారి, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష, కార్యదర్శులు ఆవుల శ్రీనివాసరావు, కనకం సైదులు, జిల్లా నాయకులు నల్లజాల వెంకటరావు, భూపాల్, యూనియన్‌నగర అధ్యక్ష కార్యదర్శులు మైస పాపారావు, చెరుకుపల్లి శ్రీనివాస్, జిల్లా నాయకులు ఎస్కే మొహిద్దీన్, నామ పురుషోత్తం, జనార్దనచారి, తాళ్లూరి మురళీకృష్ణ, మేడి రమేష్, ఆనంద్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

**ఖమ్మం బ్యూరో, జూన్ 1**

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల నిర్వహణకు ఉమ్మడి జిల్లా సర్వం సన్నద్ధమైంది. అధికార యంత్రాంగం కొన్నిరోజులుగా ఈ పనిలో నిమగ్నమైంది. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జూన్ 2న ఆవిర్భావ వేడుకలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో ఉమ్మడి జిల్లాలోని సమీకృత ప్రభుత్వ కార్యాలయాల సముదాయాలు రంగురంగుల విద్యుత్ కాంతులతో విరాజిల్లుతున్నాయి. ప్రభుత్వ,ప్రైవేట్ కార్యాలయాల్లో సైతం ఈ ఉత్సవాలను నిర్వహించాలని పిలుపునివ్వడంతో జిల్లా వ్యాప్తంగా సందడి నెలకొంది. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో ప్రజాప్రతినిధులు ప్రసంగాలకు తావులేదు. వారు పాల్గొన్నప్పటికి ఆడియన్స్ గ్యాలరీలోనే ఉండి వీక్షించవలిసి ఉంటుంది. ఆదివారం జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొంటారు. ఖమ్మంలోని అమరువీరుల స్థూపం వద్ద ఖమ్మంలోని మయూరి సెంటర్లో గల అమరవీరుల స్థూపం వద్ద వీరులకు నివాళులు అర్పించి కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రసంగిస్తారు. అలాగే కొత్తగూడెం కేంద్రంలో కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించి తదనంతరం కలెక్టర్ కార్యాలయంలో పాల్గొంటారు. సింగరేణి ప్రధాన కార్యాలయంలో సిఎండి బలరాంనాయక్ జెండాను ఉదయం 9గంటల వరకు మొదట జాతీయ జెండాను ఎగురవేసి ప్రసంగిస్తారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని నగరంలోని ప్రధాన సెంటర్లు విద్యుత్ దీపాలతో అలంకరించారు. దీంతో జిల్లాలో పండగ వాతావరణం నెలకొంది..

## గిరిజనులు తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి

### -ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్

**భద్రాచలం, ప్రభాతవార్త :** రోజురోజుకు ఎండ తీవ్రత ఎక్కువ అవుతున్నందున మారుమూల ఆదివాసీ గిరిజన గ్రామాలలో నివసిస్తున్న గిరిజన కుటుంబాలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజన గ్రామాలలో ఉండే ఆదివాసీ గిరిజనులు చిన్నపిల్లల నుంచి మొదలుకుని వృద్ధుల వరకు అత్యవసరమైతేనే ఇంట్లో నుంచి బయటకు రావాలని, బయటకు వెళ్ళినప్పుడు ఎండ నుంచి కాపాడుకోవడానికి గొడుగు లేదా టోపి విధిగా వెంట తీసుకుని వెళ్ళాలని, వేసవిలో దాహం వేయకపోయినా క్రమం తప్పకుండా నీరు త్రాగుతూ ఉండాలని, ఎవరికైతే అనారోగ్య లక్షణాలు అనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించాలని, ప్రతి రోజు ఓఆర్ఎస్, నిమ్మకాయ నీరు, చల్లటి మజ్జిగ వంటి పానీయాలు ఇంట్లో తయారు చేసుకుని తాగుతూ ఉండాలని కోరారు. ఇలా తాగడం వలన శరీరాన్ని డిహైడ్రేషన్ కాకుండా సహాయపడతాయని, అలాగే లేత రంగులో ఉండి, వదులుగా ఉండే సున్నితమైన కాటన్ దుస్తులను ధరించాలని ఆయన తెలుపుతూ ఎవరికైతే ఎండ తీవ్ర వల్ల అస్వస్థతకు గురి అయితే వెంటనే ఏఎన్ఎం, ఆశావర్కర్లను సంప్రదించి దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్ళి ప్రథమ చికిత్సలు చేయించుకోవాలని ఆయన తెలిపారు.

# ఏజెన్సీ యువత క్రీడల్లో రాణించాలి

### -అంజిపాక క్రికెట్ టోర్నమెంట్‌లో క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్‌లో టాస్ వేసిన ఎంపీ అభ్యర్థి బలరాంనాయక్

### -ఫైనల్‌కు వచ్చిన జట్లకు జెర్సీలు అందజేత



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** ఏజెన్సీలోని యువత విద్యా క్రీడల్లో రాణించాలని మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ కేంద్రమంత్రి బలరాం నాయక్ అన్నారు. దుమ్ముగూడెం మండలంలోని అంజిపాక గ్రామంలో గత నెల రోజులుగా నిర్వహిస్తున్న అంజుపాక ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌కు ముఖ్య అతిథిగా శనివారం బలరాంనాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫైనల్‌కు చేరిన అంజిపాక, కొత్తూరు జట్లకు జెర్సీలను అందించారు. ఫైనల్ మ్యాచ్ టాస్ నిర్వహించి క్రీడాకారులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఏజెన్సీలో ప్రతిభ గల క్రీడాకారులు ఉన్నారని, వారి నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఇటువంటి టోర్నమెంట్‌లు ఎంతో ఉపయోగపడతాయని ఆయన అన్నారు. అంజిపాక యూత్ నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్ ఎందరికో ఆదర్శంగా నిలవాలని అన్నారు. ఫైనల్ మ్యాచ్ అంజి పాక వర్సెస్ కొత్తూరు జట్లు తలపడగా ఫైనల్ మ్యాచ్ విజేతగా అంజిపాక జట్టు నిలిచింది. ద్వితీయ స్థానాన్ని కొత్తూరు జట్టు కైవసం చేసుకోగా, తృతీయ స్థానాన్ని మంగు వాయిబాడువా, నాలుగవ స్థానాన్ని భైరాగులపాడు జట్టు నిలబెట్టుకున్నాయి. ప్రథమ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.30వేలు, రెండవ స్థానంలో జట్టుకు రూ.20వేలు, మూడవ స్థానంలో ఉన్న జట్టుకు రూ.10వేలు, 4వ స్థానంలో నిలబెట్టుకున్నకు రూ.5వేలను బహుమతి ప్రధాన కార్యక్రమంలో అందించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వినీల్, సీనియర్ రాజకీయ నాయకులు హలీమ్‌ఖాన్, కెల్లా వేణుగోపాల్, సీతారామారావు, అంజిపాక మాజీ సర్పంచ్ నాగేంద్రబాబు, నిర్వహక కమిటీ సభ్యులు ఉబ్బా వేణు, శివ, సంపత్, పలువురు క్రీడాకారులు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

